తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 04 డిసెంబర్ 2024 | పేజీలు-21

## ప్రభుత్వ పాఠశాల స్వీపర్ కు రూ.30 వేల వేతనం సొంతంగా అందచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):**



నందిగామ మండల పరిధిలోని వీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వీపర్ గా పని చేస్తున్న శ్రీనివాస్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంతంగా వేతనం అందచేసారు. గత సంవత్సరం నుండి ఎలాంటి జీతాలు ప్రభుత్వ సమకూరనందుకు తన సొంత డబ్బులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శరీరానికి కానీ సంకల్పానికి కాదు

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**-దివ్యాంగుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా ఉంటా**

**-నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి**

- మిగతా2లో




**నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

అంగ వైకల్యం శరీరానికి కానీ సంకల్పానికి కాదని దివ్యాంగులు మనోధైర్యంతోఅన్నిరంగాల్లో రాణించాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అండగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు ఇద్దరు దివ్యాంగులకు ల్యాప్టాప్ లను, రాష్ట్ర, జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల్లో మొదటి, రెండవ స్థానాల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.నాగర్ కర్నూలు జిల్లాలో 21,794 మంది వివిధ లోపాల దివ్యాంగులు ఉన్నారని, 12,777 మంది దివ్యాంగులకు ప్రభుత్వం నుండి 4016 రూపాయల పింఛన్ అందుతుందని తెలిపారు. దివ్యాంగులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తామని, రాష్ట్రస్థాయి లో పరిష్కరించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసలైన దివ్యాంగులకు కాకుండా ఇతరులకు ఎవరికైనా సదరం సర్టిఫికెట్లు అందినట్లయితే వెరిఫికేషన్ చేయించి నిలుపుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో నాలుగు శాతం రిజర్వేషన్ నుండి ఐదు శాతం పెంపుదలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.దివ్యాంగుల రుణ మంజూరుకు సంబంధించి బ్యాంకర్లతో ఎమ్మెల్యేలు, ఎంపీ తో చర్చించి, అత్యధికంగా రుణాలు అందేలా కృషి చేస్తామన్నారు సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృత నిశ్చయంతో ఎల్లవేళలా పనిచేస్తుందని చెప్పారు.వైకల్యం అనేది శరీరానికే కానీ, సంకల్పానికి కాదని కలెక్టర్ అన్నారు. తాము ఎవరికీ తీసిపోమని నిరూపిస్తూ అన్ని రంగాల్లో ముందుకు పోతున్న దివ్యాంగులందరికీ ప్రపంచ దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు'అని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.

# ఆలూరు వద్ద జరిగిన ఘటన దురదృష్టకరం..

- ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే లు
- మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- రైతు భీమా క్రింద 5 లక్షలు, ఎన్ హెచ్ఏఐ ద్వారా 2 లక్షల ఎక్స్ గ్రేషియా
- రేవంత్ రెడ్డి చొరవతో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు పనులు ప్రారంభం
- డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



**పరిగి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):**

ఆలూరు గేట్ వద్ద సోమవారం జరిగిన ప్రమాదం పై డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి మ్యాన్నెగూడ లో మంగళవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిన్న చేవెళ్ళ మండలం ఆలూరు వద్ద జరిగిన ఆక్సిడెంట్ దురదృష్టకరమని, చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నమని తెలియజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రైతు భీమా క్రింద 5 లక్షలు, ఎన్ హెచ్ఏఐ ద్వారా 2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించామని ఇంకా ప్రభుత్వం నుండి సహాయం అందిస్తామని తెలిపారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. కేంద్రం లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు ఆస్కార్ ఫెర్నాండెజ్ మంత్రి ఉన్నపుడు నేను వారికి విజ్ఞాపన పత్రం ఇవ్వగా వారు తక్షణం ఈ రోడ్డు ను మంజూరు గురించి ఆదేశాలు ఇవడం జరిగింది అని తెలిపారు. గత 10 యేండ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు పూర్తి చేయాలని చొరవ తీసుకోలేదని అలాగే రోడ్డు కు ఇరువైపులా చెట్లు తీయవద్దని కోర్టులో( ఎన్జిటి) కేసులు వేసినప్పుడు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసు గురించి పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి కాకూడదని కేసిఆర్ చొరవ తీసుకోలేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వారు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున వాదించి కోర్టులో కేసులు ఎత్తి వేయించారని, వేరే ఎన్జిఒ వాళ్ళు మరిన్ని కేసులు వేసినప్పుడు మరో సారి కోర్టులో ప్రభుత్వం తరపున వాదించి కోర్టు అనుమతి నవంబర్ 28 నుండి పొందిన తర్వాత తక్షణం రోడ్డు పనులు ప్రారంభం చేయడం జరిగింది అని అన్నారు. గత నెల 28 నుండి మొయినాబాద్ మండలంలోని మృగవాని పార్క్ వద్ద, కనక మామిడి వద్ద, ముడిమ్యాల వద్ద వంపులు తోపాటు జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం అయినవి అని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ప్రభుత్వం రోడ్డు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉంది అని తెలిపారు.

- మిగతా2లో

# అంగవైకల్యం శరీరానికి కానీ సంకల్పానికి కాదు

-మొదటిపేజీ తరువాయి

శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు.ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, అసెంబ్లీలో కూడా చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఎల్లవేళలా పిలిస్తే పలుకుతానని, మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, నాగర్ కర్నూల్ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసే లేఅవుట్లు యందు స్థలాలను కూడా దివ్యాంగులకు కేటాయించేలా కృషి చేస్తానన్నారు. పలువురు దివ్యాంగ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా 2009లో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 300 రూపాయలు నెలకు అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి 200 రూపాయలు అందించేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 300ల రూపాయలు అందిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4016 రూపాయలు అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో రెండు వేల రూపాయలు పెంచాలని పలువురు దివ్యాంగులు డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలకు ఎమ్మెల్యే, కలెక్టర్ అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా డి డబ్ల్యుఓ రాజేశ్వరి, డిఆర్డిఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, రాష్ట్ర, జిల్లా స్థాయి దివ్యాంగ నాయకులు కందనూరు నిరంజన్, రాజశేఖర్, శ్రీశైలం, శంకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు వద్ద జరిగిన ఘటన దురదృష్టకరం..

-మొదటిపేజీ తరువాయి

10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రులుగా పని చేసిన ఈ ప్రాంత నాయకులు రోడ్డును పూర్తి చేయకుండా ఇప్పుడు అనవసరంగా రేవంత్ రెడ్డి పై ఈ ప్రాంత ఎమ్మెల్యేల పై అబద్ధపు నిందలు వేయడం తగదని హెచ్చరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇప్పటికే 330 ఎకరాల భూములు రోడ్డు విస్తరణకు అవసరం ఉండి సంబంధిత రైతులకు భూ పరిహారం 135 కోట్లు చెల్లించడం జరిగింది అని తెలిపారు. ఒక్క కేసు పెండింగ్ ఉన్నప్పటికీ కొన్ని విస్తరణ పనులకు అనుమతి తీసుకొని పని చేస్తున్నామని మిగతా వాటిని ఛేదించి అన్ని కేసులు క్లియర్ చేసుకొని రోడ్డు పూర్తి చేస్తాం అని తెలియజేస్తూ ఈ ప్రాంతానికి సాగు నీరు లేకుండా చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గత 10 యేండ్ల నుండి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని వికారాబాద్ జిల్లాలో ఒక సంవత్సరంలోనే నేవీ రాడార్ పనులకు శంకుస్థాపన తోపాటు వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ కు సర్వే లాంటి పెద్ద పనులకు శ్రీకారం చేపట్టామని తెలిపారు.ఇంకా ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ రోడ్డు



పనులను రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తో పోయిన నెల 28 వ తేదీ నుండి ప్రారంభించడం జరిగిందని, అనవసరంగా ప్రభుత్వం పై నిందలు వేయకుండా మీరు ఏం చేశారో తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వం రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని పని చేస్తుందని, సత్వరముగా రోడ్డును పూర్తి చేస్తాంమని ఎన్ హెచ్ఏఐ అధికారులు తెలిపారు. తదనంతరం ఆలూరు గేట్ వద్ద ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని ప్రభుత్వం స్థలం కేటాయించి కూరగాయలు అమ్ముకునే విధంగా ఏర్పాటు చేస్తాం అని ఎమ్మెల్యే లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవేళ్ల రోడ్డు ప్రమాదం బాధాకరం సకాలంలో రోడ్డు విస్తరణ చేయుటలో విఫలం

**– మాజీ, తాజా ప్రజాప్రతినిధులు రాజకీయ సన్యాసం తీసుకోవాలి**

**– ముకుంద నాగేశ్వర్, టీజేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా**

**పరిగి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారిపై చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని ఆలూరు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని బాధితులను, బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. చేవెళ్ల పార్లమెంటు పరిధిలోగల ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రజల ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి, భద్రతతో కూడిన ప్రయాణానికి ప్రజల అవసరాలకు అనుగుణంగా సకాలంలో ప్రారంభించక, ఆలస్యమవడం వల్ల ప్రమాదాలకు కారణమగుచున్నది దీనికి కారణమయిన ప్రజాప్రతినిధులు మాజీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డు ప్రమాద ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రస్తుత తమ పదవులకు రాజీనామా చేయాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత నిజాం కాలం నాటి అతి భారీ వేప చెట్లు రోడ్డుకి ఇరువైపులా ఉన్నప్పటికీ సుమారుగా 130 కి.మీ హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి అన్ని న్యాయపరమైన సమస్యలను అధిగమిస్తూ రెండు-మూడేళ్లలోనే పూర్తయింది, అదేవిధంగా హైదరాబాద్ (టిఎస్పిఏ) నుండి మన్నెగూడ వరకు 50 కిలోమీటర్ల రహదారి పూర్తయి ఉంటే ప్రభుత్వం ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి వస్తున్న న్యాయపరమైన సమస్యలను తక్కువ కాలంలో పరిష్కరించుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. సుమారుగా 10 నెలలలో పూర్తి కావలసిన హైదరాబాద్-మన్నెగూడ జాతీయ రహదారి పనులను ఏడేళ్లయిన పూర్తి చేయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం దురదృష్టకరం అని అన్నారు. జాతీయ రహదారి పనులను హైదరాబాద్-మన్నెగూడ వరకు సకాలంలో పూర్తి చేయడంలో విఫలమైన ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి శాసనమండలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తమ పదవులకు రాజీనామా చేసి రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకొని సమర్థ వంతమయిన నూతన నాయకత్వానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.3000 ఎకరాలలో దామగుండం రాడార్ స్టేషన్ ఏర్పాటు విషయంలో పర్యావరణ అనుమతులు ఇచ్చిన విధంగానే హైదరాబాద్-మన్నెగూడ జాతీయ రహదారి విషయంలో కూడా అనుమతులు ఇవ్వాలని,తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి విషయంలో న్యాయపరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకొని సంవత్సరంలోపు రహదారి పనులను పూర్తి చేయాలని ముకుంద నాగేశ్వర్ అన్నారు.

## బషీరాబాద్ మండలంలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు

**-త్వరలో ఇందిరమ్మ ఇండ్లు**

**-కాంగ్రెస్ పాలనలో తాండలు అభివృద్ధి**

**-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**బషీరాబాద్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో మంగళవారం రోజు కాశీంపూర్, మల్కన్ గిరి,గొట్టిగ ఖుర్దు, భోజ్య నాయక్ తండ, బాబు నాయక్ తండ, మాసాన్ పల్లి, కొర్విచెడ్, క్యాద్గిర,ఇందర్ చెడ్,జీవన్గి,పలు గ్రామంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సిసి రోడ్స్, సైడ్ డ్రైన్స్, పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా వెంటనే ఆర్ గ్యారంటీల స్కీం లొ ముందుగా మహిళలకు బస్సు ఫ్రీ 200 యూనిట్ కరెంట్ ఫ్రీ, మహిళలకు గ్యాస్, రైతు రుణమాఫీ వంటివి , ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చడం జరిగింది , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన వెంటనే నిరుద్యోగులకు 50వేల ఉద్యోగులు భర్తీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గానికి 3,500 ఇల్లు మంజూరు చేయడం జరిగింది వాటిని నిరుపేదలైన వారికి వెంటనే అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతు భరోసా వంటి పథకం అసెంబ్లీలో అఖిలపక్షంతో నిర్ణయం తీసుకొని వెంటనే ఈ పథకం ప్రారంభమైస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ వెంకటేష్ , ఎంపీడీవో విజయ్ కుమార్ , ఎంఈఓ సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, సూర్య నాయక్, సునీత, భీమ్ , భీమప్ప శాంతి భాయ్, రాము నాయక్, శ్రీనివాసరెడ్డి, పవన్ ఠాకూర్ ,నరేష్ చౌహాన్, సిద్ధు, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, రాములు,కాంగ్రెస్ కార్యకర్తలు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా

**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 03:**

గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలో ప్రపంచ దివాంగుల హక్కుల దినోత్సవం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ మాట్లాడుతూ 2016 సంవత్సరంలో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హక్కులు సౌకర్యాలు గురించి మాట్లాడడం జరిగింది ర్యాలీ కూడా చేయడం జరిగింది. మల్దకల్ సంత బజార్ నుండి గద్వాలకు పోయే మెయిన్ రోడ్డు వరకు ఊరేగింపు కార్యక్రమం చేయడం జరిగింది. నినాదాలతో ఇటీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ వ్యవసాయ ఉట్టిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు. అర్జున. వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొని ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా జరపడం జరిగింది.

## నారాయణఖేడ్ ఎస్సైగా శ్రీశైలం



నారాయణఖేడ్:

నారాయణఖేడ్ మండల నూతన ఎస్సైగా రాశుల శ్రీశైలం సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా బంట్వారం పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇక్కడే విధులు నిర్వహించిన ఎస్సై విద్యచరణ్ రెడ్డి సంగారెడ్డి రూరల్ పోలీస్టేషన్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతలు దృష్ట్యా మండల ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ఎవరైనా సరఫరా చేస్తే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీ



మర్కూక్ డిసెంబర్ 03(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి,రాధిక మర్కుక్ మండలంలోని గణేశపల్లి , వర్ధరాజ్పూర్ గ్రామంలోని విత్తన షాప్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిక్షలు నిర్వహించారు.విత్తన డీలర్లు అందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డులను రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపారులు విత్తనాల బిల్లులు, ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో అధికారులకు చూపాలన్నారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు బిల్లులను తీసుకుని పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. సిద్దిపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

### -సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి

చేర్యాల ప్రజాజ్యోతి :

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సిద్దిపేట డీఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన వికలాంగులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా జీవించాలని అన్నారు. అనంతరం చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్, చేర్యాలలోని కస్తూర్బ గాంధీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పలు రకాల సూచనలు చేశారు. ఆయన వెంట చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, సిబ్బంది ఉన్నారు.

## పెండింగ్ లో ఉన్న లేప్రసి, పోలియో డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తాం

### – సీఐటీయూ ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ఆషా వర్కర్స్ ధర్నా, అధికారులతో వాగ్వాదం

జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )



అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న ఆశ వర్కర్లతో రోజు వారి పని కాకుండా అదనంగా అనేక రకాల పనులు చేయిస్తున్న ప్రభుత్వం లెప్రసి సర్వే కూడా ఎలాంటి పారితోషికాలు లేకుండా చేయా లని ఒత్తిడి తేవడం సరైనది కాదని తక్షణమే గత సంవత్సరం నిర్వహించిన సర్వే సంబంధించిన డబ్బులు ( పారితోషికాలు ) కూడా ఇప్పటి వరకు చెల్లించలేదని తక్షణమే గత సంవత్సరం చేసిన వాటి డబ్బులను ఇచాకే సర్వే చేస్తామని అప్పటి వరకు సర్వేలు చేసేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. మంగళవారం లెప్రసి, పోలియో సర్వేకు సంభందించిన పెండింగ్ పారితోషి కాలు ఇవ్వాలనీ, ప్రస్తుతం సర్వే చేయబో మని, సర్వే కోసం ఒత్తిడి చేయరాదని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ధర్నా చేయడంతో పాటు సీ హెచ్ ఓ రవి, ఇతర అధికారులతో వాగ్వాదం చేయడం జరిగింది. అనంతరం సీ హెచ్ ఓ రవి, కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత సర్వే డబ్బులు చెల్లించకుండా మళ్ళీ అదే రకమైన పనులు చేయించడం సరైనది కాదని, సర్వే చేయాలని ఒత్తిడి తీసుకు రాకూడదని, సర్వేకు సంబంధించిన డబ్బులు వచ్చే వరకు సర్వే చేసేది లేదని అన్నారు. ఆషా వర్కర్స్ పై ఒత్తిడి చేయ రాదని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆషాల పట్ల చిన్న చూపు చూస్తూ పని ఒత్తిడి తేవడం సరైనది కాదని, ప్రభుత్వం పెండింగ్ డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శి శశికళ, శశిరేఖ ఉపాధ్యక్షులు నందమ్మ, నాయకులు లక్ష్మి, శ్యామల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి



### – జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ (ప్రజాజ్యోతి )

సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పిలుపునిచ్చారు. మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా మంగళవారం నిర్వహించిన 02 కే రన్ లో క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహవంతంగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా డిసెంబరు మూడవరోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధి కారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. 2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశం విజయవంతం చేయండి

### –రాష్ట్ర గౌడజన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్3

తెలంగాణ రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా గౌడ సంఘం సర్వ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6 వ తేదీ శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు కౌడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశం కు గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలుకట్టే విజయ్ కుమార్ గౌడ్, ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని సంఘం బలోపేతం తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లాలోని గౌడ సంఘం మిత్రులు పెద్దలు జిల్లా కమిటీ సభ్యులు అందరూ హాజరై పెద్ద ఎత్తున సమావేశాన్ని విజయవంతం చేయాలని దుర్గా గౌడ్ కోరారు



# సివిల్స్ లో అలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**- ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు న్యాయ సేవా సహాయ సహకారాలు అందిస్తాం**

**- సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్**

**-ఆత్మస్థైర్యంతో వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి అడిషనల్ ఎస్పీ మహేందర్**

**-ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు**

**-జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి)

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం, జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డి డబ్ల్యూ స్వరూప, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టంలిఅని అన్నారు.దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21 కి పెంపు చేసినట్లు వివరించారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డిఎం తో సంప్రదించి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఆఫీసులో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్ తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయాన్నారు దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలి అనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసా పత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు. మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇంచార్జ్ శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కుంభాభిషేకంలో భాగంగా ప్రతిష్ట హెూమాలు



గద్వాల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన అది శిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల ఐదున జరిగే మహా కుంభాభిషేకం, ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టల లో భాగంగా మంగళవారం ప్రతిష్ట హెూమాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈనెల ఐదున మంత్రాలయం శ్రీ శుబుదేంద్ర తీర్థ స్వామి చేతులమీదుగా మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. శ్రీసీతా రామ లక్ష్మణ ఆంజనేయ భీమా మధ్వా చార్యుల,ధ్వజస్తంభ కలశ ప్రతిష్టలు జరగనున్నందున విగ్రహాలకు జలాధివాసం పుష్పాదివాసం దాన్యాదివాసం నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు, శతాధిక ప్రతిష్ట (1045)రమేషాచారి యాగ్నికంతో రామాచారి, వాసుదేవా చారి, ప్రద్యుమ్న, అజిత్, ప్రదీప్, ప్రసన్న, నరేష్, ప్రాణేష్, రవి ఆధ్వర్యంలో హెూమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీశైల ప్రభ కన్నడ ఎడిటర్ బలరామాచారి, హైదరాబాద్ ప్రసన్న చారి ప్రవచనాలు వినిపించారు.ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేంద్ర దాస్, పట్వారి అరవిందరావు, బాబురావు, చంద్రశేఖర రావు, అశోక్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలోమా ఇంటి మహాలక్ష్మి కానుక



రాయపోల్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి

దుబ్బాక నియోజకవర్గంలోని కత్తి కార్తీక గౌడ్ చేపట్టిన శ్రీమంతం కానుక కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మంగళవారం మిరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామానికి చెందిన సార లాస్య గర్భిణి స్త్రీకి చీర సార్లతో న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మీరుదొడ్డి మండల్ అధ్యక్షులు అంజిరెడ్డి, గ్రామ అధ్యక్షులు గుణ్ణమ్మగారి ప్రసాద్, గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు నరేష్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, గణేష్, కిరణ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ ద్వారానే పత్తి రైతులు అమ్ముకోవాలి

**-దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు**

**-ప్రభుత్వం మద్దతు ధర పొంది లబ్ధి పొందగలరు**

**-నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ కార్యదర్శి వీరిశెట్టి**

నారాయణఖేడ్:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు ద్వారానే పత్తి రైతులు అమ్ముకోవాలని దళారులకు ఇచ్చి మోసపోవద్దని నారాయణఖేడ్ ప్రభుత్వ మార్కెట్ కమిటీ కార్యదర్శి వీరిశెట్టి అన్నారు. మంగళవారం మనూరు మండలంలోని డవురు శివారులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్క రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు 4906 మంది రైతులు సీసీఐ ద్వారానే పత్తి అమ్ముకున్నారని, వారికి వెనువెంటనే ఆధార్ కార్డు కీ అనుసంధానం ఉన్న బ్యాంక్ అకౌంట్లో ఇప్పటి వరకు 54 కోట్ల 53 లక్షలు రూపాయలు వరకు అకౌంట్లో వేయడం జరిగిం దని తెలిపారు. ప్రస్తుతం నారాయణఖేడ్ నియో జకవర్గంలో 8 సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పత్తి క్వింటాల్ కి 7521 రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు. వాతావరణం దృష్ట్యా రెండు రోజులు బుధవారం మరియు గురువారం కొనుగోలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈనెల ఆరో తేదీ నుండి మళ్లీ పత్తి కొనుగోలు పున ప్రారంభిస్తామని తెలిపారు. రైతులకు సీసీఐ కొనుగోల ద్వారా ఏమైనా ఇబ్బందులు వస్తే తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు.



# సమావేశానికి తరలి వెళ్లాం

**-మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్**

పాపన్నపేట,డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):



ఈనెల 6 న కౌడిపల్లి మండల కేంద్రం లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించను న్నారని పాపన్న పేట గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరు లతో మాట్లాడారు. ఇట్టి సమా వేశంలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చర్చించనున్నారని, సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. గౌడ సంఘం పెద్దలు, సభ్యులు ఇట్టి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



కొల్చారం ప్రజాజ్యోతి :

ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని కరంట్ ఉమా రాజగౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 50 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నాగభూషణం,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,శివకుమార్ స్వామి ,అనిల్,పాపగౌడ్,కిరణ్ గౌడ్ , చిన్న రాములు,నర్సిములు,నాగరాజు, పాంద్ర వెంకటేశం, అంజయ్య, చంటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో మహిళా ఉద్యోగానికి ఆహ్వానం

కొల్చారం (ప్రజాజ్యోతి )

కస్తూర్బ గాంధీ బాలికా పాఠశాలలో రాత్రి కాపలా దారు నైట్ వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీ ఉన్నందున మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కేజీబీవీ ప్రిన్సిపల్ ధరణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత ఉద్యోగానికి అర్హతలు 10 వ తరగతి పాసై ఉండాలని 18 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలు అర్హులు అని తెలిపారు.తేది: 4/ నుండి 5/12/24 వరకు రెండు రోజులు దరఖాస్తులను కొల్చారం కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో ఉదయం : 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తీసుకుంటామని ప్రిన్సిపాల్ తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్ 9573082435 8332918016.

# CMRF చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్:



మండలంలోని తుర్కాపల్లి గ్రామానికి చెందిన అవుసాలి పండరి తండ్రి శంకరప్ప 30,000 రూపాయలు మరియు నిరుడి అఖిల భర్త నిరుడి ప్రవీణ్ గారికి 23,500 రూపాయల వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు వారి ఇంటికి వెళ్లి అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి. వారితోపాటు మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, తుర్కాపల్లి తాజా మాజీ సర్పంచ్ మరియు మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మాల్గొండా,తుర్కపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య గారు ,గ్రామ ప్రముఖుడు అనంతరావు దేశ్ముఖ్ యూత్ అధ్యక్షులు తుకారాం ముదిరాజ్ ,విద్యాకమిటీ చైర్మన్ విఠల్ గౌడ్,తాజా మాజీ వార్డ్ నెంబర్స్ అశోక్ గౌడ్, బాకం వీరారెడ్డి, ఊరటి పండరి.చాకలి జ్ఞానేశ్వర్, నిరుడి ప్రకాష్ ఎల్లా గౌడ్ , మల్ల గౌడ్, విట్టల్ గౌడ్, అవసలి ప్రభాకర్, ప్రవీణ్ కుమార్. గోవిందు ఎల్లయ్య, సాదత్ అలీ, కుమ్మరి నర్సింలు శంకర్ తదితరులు ఉన్నారు.

# సింహగర్జన విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు**

రాయపోల్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి




సికింద్రాబాద్ లో ఆదివారం జరిగిన చలో హైదరాబాద్ మాలల సింహగర్జన బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన మాల ఆత్మీయ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని, అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. వర్గీకరణ జరిగితే పార్లమెంటరీ విధానంలో జరగాలన్నారు. సుప్రీంకోర్టు కూడా రాజ్యాంగానికి లోబడే పనిచేయాలి తప్ప రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చే అధికారం లేదన్నారు. గతంలోనే 2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు వర్గీకరణ అమలు చేస్తే అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టు వేసింది. ఇప్పుడు వచ్చిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పు కాదని మందకృష్ణ మాదిగ, నరేంద్ర మోడి తీర్పు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు చేపట్టిన సింహగర్జన భారీ బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన మాల సోదరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే చైతన్యం, ఐక్యమత్యం వర్గీకరణ రద్దయ్యేంత వరకు కొనసాగించాలని, రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు భవిష్యత్ ఉద్యమాన్ని కొనసాగిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సిద్దిపేట జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మండల యాదగిరి, మిరుదొడ్డి మండల అధ్యక్షులు దార స్వామి, నాయకులు మిందే రమేష్, జీడిపల్లి రమేష్, కూతురు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఏమి చేసారని ప్రజా పాలన విజయోత్సవాలు**

**-ప్రజలను మభ్య పెట్టేందుకే అభివృద్ధి జపం!**

**-బి ఆర్ ఎస్వీ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ల సందీప్ రెడ్డి**

తాండూర్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి :



అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవడంలో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం కోల్పోయారాని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని విమర్శించారు. వంద రోజుల్లోపే 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పినా నాయకులు అమలు చేయకుండానే సంబరాలు చేసుకోవడంలో ఆంతర్యమేమిటిని ప్రశ్నించారు. మహిళలకు గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ 2500 ఇస్తామని మోసం చేస్తూ కాలం వెళ్లదీ స్తుంటున్నారు. అలాగే 5వందలకే గ్యాస్ సిలిండర్లని చెప్పి 900 కు పైగా ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి కొందరికే పరిమితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేసేంతవరకు ప్రజలకు మద్దతుగా నిలుస్తామని హెచ్చరించారు.

## ఉమామహేశ్వర క్షేత్రానికి విరాళం అందజేత

నాగర్ కర్నూల్ డిసెంబర్ 3( ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిలుతున్న ఉమామహేశ్వర క్షేత్రంలో వనపర్తి జిల్లాకు చెందిన విజయలక్ష్మి మంగళవారం తన భర్త కీర్తిశేషులు నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఉమామహేశ్వర క్షేత్ర నిత్య అన్నదానికి 25వేల రూపాయల విరాళం అందజేయడం జరిగిందని ఆలయ ఈవో శ్రీనివాసరావు ఉమామహేశ్వర చైర్మన్ బి మాధవరెడ్డి పేర్కొన్నారు. అనంతరం విరాళం అందజేసిన వారికి ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అదేవిధంగా వనపర్తి జిల్లాకు చెందిన విజయలక్ష్మి కుటుంబ సభ్యులు అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

-ప్రభుత్వం చేపట్టినటువంటి కులగణాల్లో కొందరు మార్పులు చేర్పులు చేస్తూ ఉన్నారు

-ఏకులం వారు ఆ కులం పేరు చెప్పాలి కానీ కులం కానీ కులం పేరు చెబుతున్నారు

-సర్వే చేస్తున్న అధికారులను తప్పుతో పట్టిస్తున్నారు

-ఏఅధికారి కూడా బలి కాకూడదు అనేది మా నైజం

-అటు వారిపై చర్యలు తీసుకోవాలి



గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 03:

గద్వాల జిల్లాలో జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు అనంతరం వారుమాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లా లో కొందరు బీసీ,కుర్మలు తప్పుడు మార్గంలో ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు కుట్రలు చేస్తూనారు.ప్రభుత్వం చేపట్టిన కులగణనలో ప్రభుత్వ వారు ఎవ్వరూ ఏకులం చెపితే అదే ప్రసుకోండి అంటూ ఆదేశాలు ఉండడం తో.దీనిని ఆసరాగా తీసుకుని సర్వే అధికారులను తప్పు దోవ పట్టించి మేము మదాసి,మధారి కుర్వలం అంటూ తప్పుగా రాయిస్తున్నారు.దీనితో ఎస్సి సమాజిక వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇట్టి విషయంలో గతంలోనే ఉమ్మడి జిల్లా కలెక్టర్ టికే. శ్రీ దేవీ కి ఒక కమిటీ వేసి ఈ జోగులాంబ గద్వాల జిల్లాలో మాదాసి. మాదారు కూర్వలు లేరు ఈ ప్రాంతంలో ఉన్నది బీసీ కుర్మలే అనీ నివేదిక అప్పటి ప్రభుత్వానికి పంపించాము.అయినా కొందరు బీసీ.కుర్మలు తమవైఖరిమార్చుకోకుండా తమ రాజకీయ లబ్ధికోసం కుట్రలు చేస్తూన్నారు. ఇట్టి కుట్రలలో ఏఅధికారి కూడా బలి కకుండా వాస్తవ దృక్పథం ముందుకు సాగాలని ఇందుకు అణుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించడం జరిగిందీ.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న మాదిగ. ఎంఎస్ పి జిల్లా కన్వీనర్. ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బజ రాజు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి గద్వాల అశోక్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు పూడూరు చిన్నయ్య ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బిచిపల్లి.తదితరులు పాల్గొన్నారు.

# మారింది పాలకులు మాత్రమే... దోపిడీలో దొందూ దొందే

-ప్రజల మనసు మళ్లించేందుకే రైతు పండగ సంబురాలు

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):

మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని బీజేపి పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల గారడి ఆరు అబద్ధాలు 66 మోసాలు అంటూ కరపత్రం రిలీజ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ హామీల అమలు చేయడంలో వైఫల్యం చెందింది అంటూ దీనికి నిరసనగా రేపు మక్తల్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బుటకపు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన మోస పూరిత హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ వచ్చి ఆరు గ్యారెంటీలను అమలపరచడంలో విఫలమైందని వాళ్ళు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వలేదని, ఉచిత బస్సు పెట్టి మహిళలను కొట్లాడుకునే విధంగా చేశారని, 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 30% మంది కూడా రుణమాఫీ చేయలేదు కానీ మొత్తం చేశామని వాళ్ళు గొప్పలు చెప్పుకుంటున్నారు రైతు భరోసా ఇస్తామని నేటికి రైతు భరోసా ప్రజలకు ఇవ్వకుండా కనీసం గత ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధునైన ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ వైఫల్యం అలాగే మక్తల్ నియోజకవర్గంలో మధ్యాహ్న భోజనం వికటించి స్కూల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి హాస్పిటల్ పాలయరు దీనికి ఈ ప్రభుత్వ వైఫల్యం ఈ రాజకీయ నాయకులు కారణమని ఈ సందర్భంగా వారు అన్నారు. మళ్ళీ ప్రజల మనసు మళ్లించేందుకే రైతు పండగ సంబురాలు చేపట్టడం సిగ్గుచేటని రెండులక్షల రూపాయల రుణమాఫీ గాలికొదిలేసినట్లేనా అని ప్రశ్నించారు. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ పాలనలో భారతావని పులకించి పోతుందని, ప్రతి ఎకరాకు 19000/- రూపాయల ఎరువుల సబ్సీడీ రైతులకి ఇస్తున్నదని కొనియాడారు. గత ముఖ్యమంత్రి అహంకారానికి, నియంతృత్వ పోకడలకి విసుగు చెందిన తెలంగాణ ప్రజానీకం,గత్యంతరం లేక హస్తానికి ఓటు వేసిందని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు,పాలకులు గుర్తుపెట్టుకొని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తే భవిష్యత్తు ఉంటుందని లేకుంటే తెరాస/బారాస కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో ప్రసన్న బలరాంరెడ్డి, బలరాంరెడ్డి, జయానందరెడ్డి, కనకరాజు,అశోక్, రాంమాధవ్, నల్లే నర్సప్ప,రాఘవేందర్, యాదిరెడ్డి, విజయరాం తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యక్తికి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గానికి చెందిన శ్రీనివాసులు అనారోగ్యంతో పాలమూరు జిల్లా క్యాన్సర్ హాస్పటల్లో అడ్మిట్ అవ్వగా అతడు రక్తహీనతతో బాధపడటంతో డాక్టర్స్ వెంటనే బి పాజిటివ్ బ్లడ్ హోల్ బ్లడ్ ఎక్కించాలని దానికి ప్రత్యేకంగా డోనర్ వచ్చి ఇవ్వాలని, డాక్టర్స్ కుటుంబ సభ్యులకు తెలపడంతో బ్లడ్ ఎక్కడ దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో మానవత్వంతో స్పందించిన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,ఫౌండేషన్ నెంబర్ రాజేష్ తో రక్తదానం చేయించి క్యాన్సర్ వ్యక్తికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, జిల్లా ప్రెసిడెంట్ శివకుమార్, రామాంజనేయులు, మరియు ల్యాబ్ టెక్నీషియన్ చందు పాల్గొన్నారు.

# వంజరి సాయి స్వామి స్వగృహంలో కనుల పండుగ అయ్యప్పస్వామి మహాపడిపూజ



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 03బీ

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వంజరి గౌరీ శంకర్ కొడుకు సాయి స్వామి స్వగృహంలో కనుల పండుగ అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరిగింది,అయ్యప్ప స్వాముల పాటలతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది,అయ్యప్ప స్వామి మహా పడిపూజ భజనలతో స్వామివారి కీర్తనలతో,కన్నె స్వాముల ఆటపాటలతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ను గౌరీ శంకర్ కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్వామివారి భక్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పివిన్ఎస్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పై అక్రమ కేసు పెట్టడం పై తీవ్రంగా ఖండించిన

– తట్టు నారాయణ

జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )



మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై అక్రమ కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం అని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఒక ప్రకటలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది అని కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుట్లకు భయపడేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే హరీష్ రావు పై కేసు పెట్టిందని ఎన్ని కేసులు పెట్టిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు అయ్యేవరకు మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని ప్రజలు మిమ్మల్ని శిక్షించడం ఖాయం అని పేర్కొన్నారు.

# గ్రంథాలయానికి భాస్కర్ యాదవ్ కుర్చీలు ప్యాడ్స్ పంపిణీ...

మనోహరాబాద్, డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి)



మండల కేంద్రంలో గ్రంథాలయానికి భాస్కర్ యాదవ్ కుర్చీలు ప్యాడ్స్ పుస్తకాలు డొనేట్ చేయడం జరిగింది మరియు గ్రంథాలయ కిటికీలకు గ్రిల్స్ ఫిట్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా గ్రంథాలయ సభ్యులు భాస్కర్ యాదవ్, ని సన్మానించడం జరిగింది విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు భాస్కర్ యాదవ్ కి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు అలాగే పిఈటి గోవర్ధన్ కానిస్టేబుల్ సురేష్ గ్రామ యువకులు అజయ్ కుమార్ కోనేటి సురేష్ కుమార్ గణేష్ గౌడ్ కుమ్మరి బిక్షపతి చిన్న యాదవ్ సతీష్ యాదవ్ సాఫ్ట్ బాల్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

# దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):

దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు మహిళా,స్త్రీ,శిశు సంక్షేమ వికలాంగుల వయోవృద్ధుల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అంగవైకల్యం అనేది విజయానికి ఏమాత్రం అడ్డుకాదని అన్నారు.ఎంతో మంది దివ్యాంగులు కష్టపడి ఎన్నో విజయాలు సాధించారని,అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం రిక్రూట్మెంట్‌కు 2% రిజర్వేషన్,పెన్షన్ అందిస్తుందని ఈ అవకాశాలను పూర్తిగా స్థాయిలో వినియోగించుకోవాలి అన్నారు. మండల స్థాయిలో దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.2016 చట్టం,92 ప్రకారం దివ్యాంగులను కించపర్చినా,అవమానించిన, భయపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్ట ప్రకారం 6 నెలల నుండి 5 సం.ల వరకు జైలుశిక్ష లేదా చర్యలు చేపట్టబడతాయని అన్నారు.ఈ విషయంపై మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సమయంలో సౌకర్యార్థం ప్రతి పోలింగ్ కేంద్రంలో సులభంగా ఓటు హక్కు వినియోగించడానికి ర్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాక దివ్యాంగులు (అంధులు)తమ ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకునేలా వారికి ప్రత్యేకంగా 'బ్రెయిన్ లిపి' సౌకర్యం కూడా అందించ బడిందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు ఉన్నాయాని, ఎక్కడ ర్యాంపులు లేనిపక్షంలో ఆ కార్యాలయాల జాబితా తయారు చేసి,ర్యాంపులు,వీల్ చైర్స్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పాదాల్లేకుండా ఒక శారీరకంగా అంగవైకల్యమైన వ్యక్తి మౌంట్ ఎవరెస్టును అధిరోహించి, అత్యున్నత శిఖరాన్ని చేరుకున్నాడని తెలిపారు.



మీరు కూడా మానసిక బలంతో జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, పారాలింపిక్స్‌లో భారత్ 29 పతకాలు గెలుచుకుని 18వ,స్థానంలో నిలిచిందని అన్నారు. దివ్యాంగులు శారీరక పరిమితులు లేకుండా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధిస్తున్నారని తెలిపారు.కాబట్టి మానసిక బలంతో మీరు కూడా జీవితంలో ఉన్నతమైన స్థాయిని చేరుకోవచ్చని అన్నారు.జిల్లాలో పోలీసు శాఖ 365 రోజులు మీకు మద్దతుగా ఉంటుందని,మీ గౌరవాన్ని దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు స్టేషన్లలో మీ సౌకర్యం కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. మానసికంగా బలంగా ఉండి,జీవితంలో విజయాన్ని సాధించాలని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో చెస్ పోటీల్లో ప్రథమ బహుమతులు పొందిన వీరేష్, అర్చన, మాధవ్‌కు అలాగే జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో గెలిచిన 26 మంది దివ్యాంగులకు ప్రైజ్, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉపాధి హామీ దివ్యాంగ కూలీలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ,డి.డబ్ల్యు.ఓ సుధారాణి,డి సి పి ఓ నరసింహ, దివ్యాంగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ చంటి బాబు,సి.డీ.పి.ఓ లు, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణ మాఫీ చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం**

అలంపూర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ శరతులు లేకుండా రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని తెలంగాణ రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. అలంపూర్ ఆలయాలు దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి మంగళవారం తెలంగాణ రైతు సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అల్లంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు. నరసింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన 48 లక్షల మంది రైతాంగానికి ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది రైతులు రుణమాఫీ పథకం లబ్ధి చేకూరడం లేదని అన్నారు.రెండు లక్షలకు పైగా ఉన్న



రుణాలను రైతులు తమ ఖాతాలో చెల్లిస్తే ప్రభుత్వం వైపు నుండి 2 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు గుర్తు చేశారు. రైతులు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఇంకొంతమంది ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సీఎం రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని అనడం సరైనది కాదన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పై పునరాలోచన చేసి రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన రైతాంగానికి రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతులు తిరుపాలు, గణేష్, ఖాజా హుస్సేన్, మద్దిలేటి, నరహరి ఉన్నారు.

# గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తా

**- విద్యుత్ ఏఈ ప్రవీణ్ కుమార్**

నాగర్ కర్నూల్ నవంబర్ 3 ప్రజా (జ్యోతి ప్రతినిధి)

గ్రామాలలో విద్యుత్ సమస్యలు లేకుండా కృషి చేస్తానని నూతన ఏఈ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రోజు విద్యుత్ కార్యాలయంలో గత వారం క్రితం నూతన విద్యుత్ అధికారి ఏఈ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఏఈ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 24 గంటల విద్యుత్ సరఫరా అదేవిధంగా పేదలకు అందిస్తున్న 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా శాయశక్తుల విద్యుత్ అధికారులు కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ ఇంజనీర్ తరుణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్,తూడి శ్రవణ్ కుమార్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ శ్రీరాములు,రాజు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**-ఎస్ఐ కాశీనాథ్ సూచన**



జహీరాబాద్, డిసెంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పట్టణ ఎస్ఐ కాశీనాథ్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించి తగు సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలన్నారు. ఆటోలను ఎక్కడబడితే అక్కడ నిలప రాదన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై 2 శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్ ఓ ప్లాంటును ప్రారంభించిన కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి,డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ కేశవ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్,రినోవేటెడ్ డ్రైనేజీ సిస్టం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ బాలకోటి రెడ్డి తో కలిసి ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలని ఉద్దేశంతో ఆర్వో ప్లాంటును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాలకోటి రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15,50,000 రూ మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి .లాయక్, సయ్యద్ షఫీ, తౌఫిక్, సమీర్ ఖాన్, ఎం. డీ అజీమ్, ఎం. డీ ఇమ్రాన్, ఆసిఫ్ ఖాన్ , మహేందర్, కయూమ్ , ఎం. డి ఆసిఫ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ భూ నిర్వాసితుల సమస్యలపై ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కృషి చేస్తా

**-సర్వం కోల్పోయిన తమకు న్యాయం చేయండి**

**-ఎకరా భూమికి 25 లక్షల పరిహారం ఏకకాలంలో చెల్లించాలి**

**- ప్రభుత్వానికి సిఫారసు చేస్తా:-ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**



జడ్చర్ల డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు కింద సర్వం కోల్పోయిన తమకు ప్రభుత్వమే అన్ని విధాల న్యాయం చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి కు వినతి పత్రం అందించారు ఉదండపూర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులు. ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలు ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరిస్తామని రాష్ట్ర నేటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఇటీవలే ప్రాజెక్ట్ సందర్శన సమయంలో భూ నిర్వాసితులకు హామీ ఇచ్చారు ఈ మేరకు. జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామం సమీపంలో నిర్మాణం అవుతున్న ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన భూ నిర్వాసితులతో మంగళవారం జడ్చర్ల లోని ప్రభుత్వ అతిథి గృహంలో రాష్ట్ర ఆర్ ఎన్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సమావేశమయ్యారు. కమిషనర్ వస్తున్నారని భూ నిర్వాసితులు ముందుగానే పెద్ద ఎత్తున అతిథిగృహానికి చేరుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేకంగా పోలీసు బలగాలు మొహరించాయి. అనంతరం భూ నిర్వాసితులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి అందజేశారు. అనంతరం కమిషనర్ తో నిర్వాసితులు మాట్లాడుతూ భూములు కోల్పోతున్న తమకు ప్రభుత్వం పూర్తిస్థాయి న్యాయం చేయాలని కోరారు అలాగే తమ భూములు సర్వే చేపట్టిన సందర్భంలో 18 ఏళ్ళు నిండిన వారికి కూడా అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగిందని కానీ పరిహారం విషయంలో మాత్రం ఇప్పటికీ ఎలాంటి స్పష్టత లేదని ప్రస్తుతం 18 ఏళు నిండిన యువకుల సంఖ్య పెరిగిందని వారిని కూడా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పూర్తిస్థాయి న్యాయం కల్పించాలని ఉదండపూర్ ,వల్లూరు గ్రామాలలోని ఇల్లు కోల్పోతున్న వారికి ఇళ్ల స్థలాలు కూడా ఇప్పటికీ కేటాయించలేదని దాంతోపాటు పరిహారం విషయంలో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం పరిహారం 25 లక్షలకు పెంచి వెంటనే ఏకకాలంలో పరిహారం చెల్లించాలని కమిషనర్ తో వారు కోరారు. దీంతోపాటు ప్రభుత్వం భూ నిర్వాసితులకు కేటాయిస్తున్న ఇండ్లను ప్లాట్లను నిబంధనలు లేకుండా లబ్ధిదారుడు తమ అవసరం నిమిత్తం అమ్ముకునేందుకు అనుకూలంగా ఉండేలా తమ ప్లాట్లను కేటాయించాలని కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో సర్వం కోల్పోతున్న తమకు ప్రభుత్వం ఒక ఎకరా భూమి అయిన ఇవ్వాలని లేదంటే ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగమైన ఇవ్వాలని గ్రామంలో ఖాళీ స్థలాల ప్లాట్లకు ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారం పదివేల గజం లెక్కన పెంచాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ భూ నిర్వాసితుల సమస్యలను నేరుగా తెలుసుకున్నానని కొన్ని సమస్యలు స్థానిక అధికారులే పరిష్కరించేవి ఉన్నాయని వాటిపై స్థానిక అధికారులకు వెంటనే పరిష్కరించేందుకు ఆదేశాలు ఇస్తామని వారి డిమాండ్లో కొన్ని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అలాంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఉదండాపూర్ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు అన్ని విధాల న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్వాసితులు ఎవరు కూడా అధైర్య పడద్దని కమిషనర్ నిర్వాసితులకు సూచించారు కమిషనర్ వెంట జిల్లా ఎస్పీ జానకి అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు డిఎస్పి వెంకటేశ్వర్లు ఇరిగేషన్ అధికారులు స్థానిక తహసిల్దార్ బ్రహ్మం గౌడ్ ఉదండాపూర్ వల్లూరు కిష్టారం ఖానాపూర్ తీగలపల్లి మరో ఐదు తండాల భూ నిర్వాసితులు హాజరయ్యారు.

# శివ బాలాజీ హాస్పటల్ ను సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ బృందం

**-హాస్పిటల్ డైరెక్టర్ కు నోటీసులు జారీ**




గద్వాల్( ప్రజా జ్యోతి) డిసెంబర్ 03:

జోగులాంబ గద్వాల జిల్లాలో శివ బాలాజీ హాస్పిటల్ లో కవిత అనే పేషెంట్ కు ఆపరేషన్ కొరకు మత్త ఇంజక్షన్ ఇవ్వడంతో ఫిట్స్ వచ్చి కొమలోకి పోయిన విషయం తెలిసినదే అనంతరం ఆమె కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం చనిపోవడం జరిగింది. ఇటు విషయంపై జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్.ఎస్ కే.సిద్ధప్ప మరియు మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్, శివబాలాజీ హాస్పిటల్ ని మంగళవారం రోజున తనిఖీ చేయడం జరిగింది. మహిళ మరణించడం వల్ల, శివ బాలాజీ హాస్పిటల్ డైరెక్టర్ కు నోటీసు ఇవ్వడం జరిగింది తదుపరి విచారణ పూర్తి అయ్యేవరకు హాస్పటల్ ను ఓపెన్ చేయకుండా నోటీసులు జర్ చేయడం జరిగింది తాత్కాలికంగా శివ బాలాజీ హాస్పిటల్ ను మరియు ఆపరేషన్ థియేటర్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలికంగా సీజ్ చేయడం జరిగిందని అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే.మధుసూదన్ రెడ్డి, తిరుమలేష్ రెడ్డి, నరసయ్య, హెల్త్ అసిస్టెంట్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు పాడి ఆవు మృతి

కోహెడ డిసెంబర్.03 (ప్రజా జ్యోతి)

పాము కాటుతో.. పాడి ఆవు మృతి చెందిన ఘటన కోహెడ మండలంలో.. చోటుచేసుకుంది. బస్వాపూర్ (అరేపల్లి) గ్రామానికి చెందిన రైతు బానోతు సురేష్ కథనం మేరకు, రోజూలాగే.. తన పాడి ఆవును కొట్టంలో రాత్రి వేళ కట్టేసి వెళ్ళాడు. మంగళవారం తెల్లవారుజామున తిరిగి వచ్చేసరికి, ఆవు పడిపోయి ఉండడంతో.. సంబంధిత పశువులా వైద్యాధికారి సంప్రదించగా.. ఆవు పై పాము కాటును గుర్తించారు. ఆకస్మాత్తుగా పాడి ఆవు మృతి చెందడంతో, 80 వేల రూపాయల నష్టం జరిగిందని బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరవుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి కార్యక్రమం



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 3(ప్రజాజ్యోతి)

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆత్మార్పణ చేసుకున్న విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదని, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో విశ్వ బ్రాహ్మణుల పాత్ర కీలకమైనదని ఎల్బీనగర్ నియోజకవర్గం స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీరామదాసు రవి చారి అన్నారు. శ్రీకాంతాచారి 15వ వర్ధంతి ని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం మలక్పేట ఎల్బినగర్ నియోజకవర్గం ఆద్వర్యంలో స్వర్ణకార సంఘం మార్కెట్ చౌరస్తాలో కమిటీ సభ్యులు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన త్యాగాలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి తుడిమిళ్ళ లవకుమార్, కోషాదికారి రాగిఫని వెంకట రమణ, ఉపాధ్యక్షుడు శ్రీరామదాసు వెంకటచారి, సంయుక్త కార్యదర్శి బావొజు రవి, సంఘ పెద్దలు శ్రీరామదాసు గోవర్ధన చారి, రాచకొండ శ్రీనివాసచారి, కీర్తిగారి అనంతచారి , కిష్టపురం రవి చారి, గద్దె మనోజ్ తట్కునూరి రవి, నారయణ, ప్రభాకరచారి, చింతొజు రవి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ

**-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ కుమారుడు అర్కల ఓంకార్ ముదిరాజ్ (కన్నె స్వామి) ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్ యాదవ్, నర్సింగం భారత్ కుమార్, కిష్టాయిపల్లి మాజీ సర్పంచ్ పులిగిళ్ల ప్రకాష్ చారి, మరియు మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు ప్రెసిడెంట్లు, స్థానిక నాయకులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటే ప్రజా పాలన సాధించినట్టే

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3(ప్రజా జ్యోతి )

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేసి పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులను సన్మానించారు. అనంతరం స్వానిధి స్వయం సహాయక బృందానికి రుణంగా మంజూరుచేసిన 2 కోట్ల 37 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వమేదైనా ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజా పాలన సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండి. సాబీర్ అలీ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పీసరి బాలమణి ఆధ్వర్యంలో బౌరంపేట్ మంచి నీటి సమస్య



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3(ప్రజా జ్యోతి )

బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2019 లో పంచాయతీ నుండి మున్సిపల్ ఏర్పడినప్పుడు వాటర్ వర్క్ బిల్లులు మెయింటనెన్స్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ వాళ్ల ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది కానీ బౌరంపేట్ గ్రామంలో వచ్చే నీళ్లు ఎవ్వరికి సరిపడా రావడం లేదు నీళ్లు లేక మరియు అధిక బిల్లుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత పంచాయతీ సమయంలో 20 రూపాయలు ఉన్న బిల్లు ఒకేసారి 250 చేయడం తో ఒక్కొక్కరికి గడచిన ఆరు సంవత్సరాల నుండి 14వేల నుండి 30 వేల రూపాయల వరకు పెరిగి ఉన్నాయి ఇంతవరకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇవ్వలే పాత పంచాయతీ బోర్ల నుండే కలిపి నీళ్లు అవి వారానికి ఒకసారి వస్తున్నాయి గ్రామంలో పైప్ లైన్లు 30 యేండ్ల క్రితం వేసినవి అయ్యి రోజూ ఒక చోట పగిలిపోవడం జరుగుతుంది మరియు ఒకే మున్సిపాలిటీలో దుండిగల్, నాగులూరు, గాగిల్లాపూర్, శంబిపూరు గ్రామాలకు ఉచితంగా నీళ్లు వస్తే అదే మున్సిపాలిటీలో ఉన్న గ్రామాలైన బౌరంపేట్, మల్లంపేట్, బహదూర్పల్లి,డి పోచంపల్లి గ్రామాలకు బిల్లులు వేస్తున్నారు కావున ఈ నీటి సమస్య పూరిగా తీరేవరకు ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులు మాఫీ చేయగలరని కలెక్టర్ కోరడం జరిగింది. పిర్యాదు ఇచ్చిన వారిలో పీసరి కృష్ణారెడ్డి, గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, నల్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )



ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ పట్టణ. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు పారిశుద్ధ్య కార్మికులకు 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కు . ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు., ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అనంతరం మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ బ్లడ్ శాంపిల్ తో టెస్ట్ చేయించుకున్నారు. మున్సిపాలిటీలో 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏదేని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా నియోజకవర్గ రెసిడెన్షియల్ పాఠశాల ని ఏర్పాటు చేసి అందరికీ విద్య అందుబాటులోకి నినాదంతో ముందుకుపోతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, సన్న దాన్యానికి 500 బోనస్, 200 లోపు యూనిట్లు వినియోగదారులకు ఉచిత విద్యుత్, 500లకు రాయితీపై గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. త్వరలో ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడం ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ సంధ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నవీన్, మెడికల్ ఆఫీసర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి ఆరు అబద్ధాలు...66 మోసాలు

-మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)



రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆరు అబద్దాలు 66 మోసాలని మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పరిధిలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాలులో"కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి సభ"నిర్వహించారు. ఈ సభకి మెదక్ జిల్లా భాజపా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను వంచించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాల పేరిట వంచనోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500, కల్యాణ లక్ష్మి పేరిట తులం బంగారం ఏమయ్యాయి ప్రశ్నించారు. ప్రజలకు మోసపూరితమైన 420 హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ తప్పనిసరి అని బూటకపు మాటలు చెప్పి గద్దెనెక్కింది. ఏడాది కాలం పాటు రెండు లక్షల రుణమాఫీ చేయకపోగా,ఏడాది నుండి వడ్డీతో సహా రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు 12000 చొప్పున రైతును ఆదుకుంటానని మోసపూరిత మాటలతో మభ్య చేశారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ 2000 ఇస్తే సరిపోవని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 4000 రూపాయలు ఇస్తామనె మాటని నిలబెట్టుకోలేక పోయారు. కాలేశ్వరం పేరుతో కేసీఆర్,మూసీ నది పేరుతో రేవంత్ రెడ్డి ప్రజలను వంచిస్తున్నారు. నర్సాపూర్ ను సిరిసిల్ల జోన్ నుండి హైదరాబాద్ జోన్ విలీనం చేస్తామని మాట ఎక్కడ పోయిందని సభ వేదికగా ప్రశ్నించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్,రఘువీరారెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్,కౌన్సిలర్ సంఘసాని సురేష్,బుచ్చేష్ యాదవ్,ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు బాబా గారి రమేష్ గౌడ్,మెదక్ జిల్లా మహిళా నాయకురాలు కవిత రెడ్డి,వివిధ మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్,నీలి నాగేష్,పెద్దపులి రవి,దశరథ్,దయాకర్, తాజా మాజీ సర్పంచ్ రాజేందర్ భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 03



శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన పెద్దకొల్ల సంజీవ్ ఆర్థిక ఇబ్బందులతో మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటిసి పబ్బా మహేష్ గుప్త, వారి సొంత నిధుల నుండి10.000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మి నర్సయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసంపల్లి రాములు గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, వంజరి కొండల్, కుంట రాజు, పంబాల సంతోష్, కుంట లింగం, చింతకింది పోచయ్య, పెద్దకొల్ల రాములు, మల్లేష్, ప్రవీణ్,, తదితరులు ఉన్నారు

# అంకితభావంతో పని చేసే వారికి గుర్తింపు

**-ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన నర్సింలు**
**-కొనియాడిన ఆందోల్ ఎంఈఓ కృష్ణ**
**- మాజీ ఎంఈఓ లు పాతూరి శంకర్- టి నర్సింలు**

మెదక్ ,పాపన్నపేట (ప్రజాజ్యోతి )




విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన టీచర్ తీగల నర్సింలు సేవలు అభినందనీయమని ఆందోల్ ఎంఈఓ కృష్ణ, టేక్మాల్ మండల మాజీ ఎంఈఓ లు పాతూరి శంకర్, టి.నర్సింలు లు కొనియాడారు. పీఆర్ టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏడుపాయల శ్రీనివాస నిలయంలో పాపన్నపేట మండల యూసఫ్ పేట గ్రామానికిచెందిన ఉపాధ్యాయులు తీగల నర్సింలు ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆందోల్ ఎంఈఓ కృష్ణ, టేక్మాల్ మండల మాజీ ఎంఈఓ లు పాతూరి శంకర్, టి నర్సింలు, మెదక్ జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షులు సుంకరి క్రిష్ణ, మాజీ అధ్యక్షులు టి రాందాస్, సత్యనారాయణ రెడ్డి, మండల పీఆర్ టీయూ అధ్యక్షుడు ఎండి అమీరొద్దీన్, సీనియర్ రాష్ట్ర నాయకులు ఆకులపల్లి దుర్గయ్య, శంకర్ రావు, తదితరులు ప్రసంగించారు.ఉపాద్యాయులు నర్సింలు టేక్మాల్ మండలంలో సుదీర్ఘంగా, కంగ్టి, వట్ పల్లి మండలాల్లో విధులు నిర్వహించి పలువురి మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఉద్యోగులకు పదవీవిరమణ సహజమన్నారు. నిబద్ధత, నిజాయితీకి టీచర్ నర్సింలు నిదర్శనమన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాద్యాయులు నర్సింలు ను పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ, ఆకులపల్లి దుర్గయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు టి రాందాస్,సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంఈఓ లు పాతూరి శంకర్, టి నర్సింలు, టేక్మాల్ పీఆర్ టియూ మండల శాఖ అధ్యక్షులు అమీరొద్దీన్, ప్రధాన కార్యదర్శి సహదేవ్, జిల్లా పీఆర్ టియూ రాష్ట్ర నాయకులు ఆకులపల్లి దుర్గయ్య, శంకర్ రావు, బాల్య, ఎల్ .మల్లారెడ్డి, కె సంగమేశ్వర్, నాయకం శ్రీకాంత్, వంశీకృష్ణ, పంతులు రాజు, దాసరి సురేష్, పోచయ్య, అశోక్ రెడ్డి, దేవదానం, అబ్రాహాము,కొత్త మల్లయ్య, కొత్త వెంకటేశం, ఇమ్మడి సంతోష్ కుమార్, టేక్మాల్ పీఆర్ టీయూ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# మనోహరాబాద్ లో ఫుడ్ ఇన్స్పెక్టర్ల ఆకస్మిక తనిఖీలు..

**- హెూటళ్ల నిర్లక్ష్యం ఎక్కువగా మండలంలో**
**- మెదక్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యంతోనే రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ ఫుడ్ ఇన్స్పెక్టర్ల తనిఖీలు**
**- గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్న జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్**
**- మామూళ్ల మత్తులో ఫోటో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్లు**

మనోహరాబాద్, డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి )



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని లంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన ర్ ఆర్ వి కర్ణన్.ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ . రోహిత్ రెడ్డి ,పి.స్వాతి, శ్రీషిక లతో కూడిన బృందం తో మంగళవారం,మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామం నందుగల సోనీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను స్టార్ స్పోర్ట్స్,బృందం తనిఖీ చేయగా పెద్దలు.చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా తినే కురుకురే, చిప్స్ నమ్కిన్స్, చిరు తినుబండారాలు వంటి ఆహార పదార్థాల తయారీ కేంద్రంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.తనిఖీల్లో బయటపడ్డ ముఖ్యమైన ఉల్లంఘనల ఎఫ్ ఎస్ ఎస్ యాక్ట్ 2006 చట్టానికి అనుగుణంగా సరైన ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ, లైసెన్స్ లేకుండా తయారీ మరియు స్టోరేజ్ విక్రయ యూనిట్ చట్టబద్ధమైన లైసెన్స్ లు లేకుండా ఆహార తయారీ చేపట్టడం. ఇతర బ్రాండ్ తో రీ ప్యాకింగ్ చేయడం టమాటా మసాలా మ్యాగీ మసాలాలు అయినటువంటి ఎక్స్పైర్ ఫుడ్ ఆడిటివ్స్, మసాలాను చిప్స్,ఫ్రైయూమ్స్ నమ్కిన్స్ మరియు ఇతర ఆహార పదార్థాలలో కలిపి తయారు చేయడం లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం పలుమార్లు కాల్చిన వంట నూనెను మరలా ఉపయోగించడం అపరిశుభ్రత వాతావరణంలో చిప్స్ తయారు చేయడం వంటివి గుర్తించి సుమారు 2,13,250 రూపాయలు విలువగల పదార్థాలను తయారు చేసి మార్కెట్లో వివిధ ప్రాంతాలకు జిల్లాలకు సరఫరా సర్ చేయడానికి సిద్ధంగా ఉన్న ఈ హానికరమైన ఆహార పదార్థాలైనటువంటి చిప్స్ నంకీన్స్ సీజ్ చేయడం జరిగింది మరియు ఫుడ్ ఆడిటివ్స్ అయినటువంటి మసాలాపొడులను అక్కడికక్కడే ప్రజాఆరోగ్యం కొరకు ధ్వంసం చేయడం జరిగింది. సీజ్ చేసిన వాటినుండి పలు ఆహార నమూనాలను సేకరించి పరీక్ష కోసం ప్రయోగశాలకు పంపిస్తున్నామని అధికారులు తెలపడం జరిగింది. ఎఫ్ఎస్ఎస్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందుకుగాను వారికి నోటీసులు, ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆహార నాణ్యత, మరియు ఆహార పరిరక్షణ మీద తీవ్ర హెచ్చరికలు చేశారు. కొందరు వ్యాపారులు ఆహార పదార్థాలను తయారుచేసి, విక్రయించే ఆహార పదార్థాలలో అధిక మోతాదులో రంగులు వినియోగించడం, మోతాదుకు మించిన ప్రిజర్వేటివ్స్, ప్రమాదకరమైనటువంటి అధిక మోతాదులో అజినోమోటో లాంటి టెస్టింగ్ సాల్ట్ లను అనారోగ్యకరమైన పరిసరాలలో ఆహార పధార్థాలు తయారు చేయడం, ప్రమాదకరమైన రంగులను ఉపయోగించడం, గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం, మిస్ బ్రాండింగ్ ఐటమ్స్ ని కొంతమంది అవగాహన లేక కొంతమంది అతి తక్కువ సమయంలో అధిక లాభార్జన కోసం ఆహారాన్ని కల్తీ చేయడం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని ఇలాంటి కల్తీల పట్ల, నాణ్యతలేని ఆహారాల పట్ల ప్రజలందరినీ అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఇంకా ఆహార తయారీలో కీటకాలు, దుమ్ము, బూజు వంటి నాణ్యతా లోపాలున్న ముడి పదార్థాలను ఉపయోగించడం, వంట నూనెలను పదేపదే మరిగించడం వంటి చర్యలు అల్సర్, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల వ్యాప్తికి దారితీసే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో, ఆహారం విక్రయించే వ్యాపారులు ప్రజలకు సురక్షిత ఆహారం అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు పాటించని, అనుమతులులేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు.ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది.

# మానవసేవయే మాధవసేవ

**-షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కేశంపేట డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో ని మండల మహిళా సమైక్య కార్యాలయం ఎదురుగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ రంగ సమస్తల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల గూర్చి మాట్లాడారు ప్రతి మనిషి దివ్యాంగులకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చి వారిని ముందుకు తీసుకపోవాలని అన్నారు అంధత్వము మనిషికేకని మనసుకు కాదని తెలిపారు మనిషి తలుచుకుంటే అంద త్వం అడ్డు రాదని మానవసేవయే మాధవసేవ అని ఆయన కొనియాడారు అనంతరం నూతన భవనాన్ని అతి త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు దివ్యాంగుల సంక్షేమం కోసం తన శక్తి మేరకు సహాయం చేస్తానని అన్నారు అనంతరం ఆయన చేతుల మీదుగా వీల్ చైర్స్ బ్యాటరీ ట్రై సైకిలను ఎమ్మారై చైర్స్ ను దివ్యాంగులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారత్నం ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఏపీఎం భగవంతు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరు జగదీశ్వరప్ప మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి యరంభాస్కర్ రెడ్డి చెంది తిరుపతిరెడ్డి నాయకుల కృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ అబ్బి సుందరయ్య మాజీ ఎంపిటిసి దిదేల లక్ష్మయ్య తిరిపీ శెట్టి దర్శన్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి సీనియర్ నాయకులు పాపిరెడ్డి గూడ నర్సింలు లాలమోని చంద్రయ్య రావుల పెంటయ్య తుమ్మల గోపాల్ పోమలపల్లి మాజీ సర్పంచ రమేష తోపాటు ప్రభుత్వం అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# చలో బస్సు భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 3( ప్రజా జ్యోతి)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న మధ్యాహ్నం రెండు గంటలకు జేఏసీ ఆధ్వర్యంలో చలో బస్సు భవన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఆర్టీసీ కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆమనగంటి వెంకన్న పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 10 సంవత్సరాల పాటు పేస్కేల్ చేయకుండా పని భారం విపరీతంగా పెంచి నరకయాతనకు గురి చేసిందని దీంతో ఆర్టీసీ కార్మికులు కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని, అందులో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతో ఉందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంలో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతగానో ఉందన్నారు.ఈ నెల తొమ్మిదిన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనిఆర్టీసీ కార్మికులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## కేశంపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి



**కేశంపేట డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

కేశంపేట పోలీస్ స్టేషన్ ను షాద్ నగర్ ఏసిపి రంగస్వామి మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్లో నేరాల నియంత్రణ, సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. అనంతరం రికార్డ్స్ పరిశీలించారు. ఈ కార్యమంలో సీఐ నరహరి, ఎస్ఐ రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికోడ్ మండలంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేసిన ఎస్సై నారాయణ



**సంగారెడ్డి డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

రాయికోడ్ మండలం ఎక్స్ రోడ్ చిమ్నాపూర్ లో మంగళవారం ఎస్సై నారాయణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నారాయణ, ట్రైనీ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉద్యమ స్ఫూర్తిని నింపిన అమరుడు శ్రీకాంతాచారి

**-విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి**

**యాచారం, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అమరవీరుల పోరాటాల వల్లే నాడు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని గొప్ప ఆశయం కోసం అసువులొడ్డిన వారి త్యాగం ఎప్పటికీ వృధా కాదని విశ్వకర్మమనుమయ సంఘం నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర సాధనకై మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ అమరుడు, వీరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడారు. రాష్ట్రం సిద్ధించేలా, ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా నాడు తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ నినాదాలతో శ్రీకాంతాచారి ఉద్యమకారుల్లో, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆత్మ బలిదానం చేసిన అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కద్పల్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**సిర్గాపూర్ డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గపూర్ మండల పరిధిలోని కద్పల్ ఎం.పి.పి.ఎస్ పాఠశాల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఈవో ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీనా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటామన్నారు. అలాగే విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మొత్తం మండల పరిధిలో 44 మంది విద్యార్థులు ఉన్నారు. వారికీ ఐ.ఈ.ఆర్.టి చంద్రశేఖర్ ప్రత్యేక శిక్షకులు విద్యను అందజేస్తున్నారు. దివ్యాంగులకు అవయవల్లో మాత్రమే వైకల్యం ఉంది,మేధస్సు కాదని, వారికీ అవకాశం అందిస్తే తప్పకుండ అందరితో పాటు అన్ని రంగాల్లో రాణిస్తారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ వెంకటేశం, ఎం.పి.పి.ఎస్ ప్రధానోపాధ్యాయులు బన్సీలాల్, ఐ.ఈ.ఆర్.టి చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు ఎం.రాజు, పి.బస్వరాజ్, సిఆర్పి శోభ, శివ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించండి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 3(ప్రజాజ్యోతి)**

జగత్ జనని గ్రామ ప్రజల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ 136 సంవత్సరాల చరిత్ర కలిగి పవిత్రమైన శ్రీశ్రీశ్రీ కాళికాదేవి అమ్మవారు,శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పునర్నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధరచారి దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అంగడి కుర్మపల్లి గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాధర చారి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో మర్యాదపూర్వకంగా ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ముంజంపల్లి విద్యాధరచారి మాట్లాడుతూ కుర్మపల్లి గ్రామ ప్రజలకే కాకుండా పరిసర గ్రామాల ప్రజలకు పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న అమ్మవారికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో అమ్మవారి పండుగలో భాగంగా మహిళలు భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరుగుతుందని, ఆలయ నిర్మాణం చేపట్టి దశాబ్దాలు గడుస్తుండడంతో ఆలయ రూపురేఖలు మారిపోయాయని, దీంతో ఆలయానికి పునర్నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల ఆకాంక్ష



మేరకు ఆ దిశగా అడుగులు వేస్తున్నామని,అందుకు తమరు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఏ అవసరం ఉన్న ఏ సమయంలోనైనా తనను సంప్రదిస్తే తగిన తోడ్పాటు అందిస్తానని ఆలయ కమిటీకి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అందోజు.వీరాచారి, ఉపాధ్యక్షులు నల్ల గిన్నెల మల్లయ్య చారి, ప్రచార కార్యదర్శి దార్ల జంగయ్య చారి,ఆదిమూలం మహేష్, దార్ల మురళి,తోట రాము, ఆలయ ప్రధాన అర్చకులు తోట గణేష్ చారి,తోట శంకర్ చారి, రాఘవేందర్,పోలోజు.బ్రహ్మంచారి,పోలోజు సంతు, తోట.రామస్వామి చారి,తోట శ్రీనివాసచారి,అశోక్ చారి, కాంగ్రెస్ నాయకులు కట్ట మహేష్,ఈరటి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేశారని సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్నారు

**-బస్తీ దవాఖానాలలో కనీస పరికరాలు లేకుండా దయానియ స్థితిలో ఉన్నాయి....**

**-బస్తీ దవాఖానాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలోని బస్తీ దవాఖానాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. దవాఖానాలలో రోగులను ఆసుపత్రి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా దవాఖాన డాక్టర్లతో మాట్లాడుతూ నెలవారీగా ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాలు బాగుండాలి అనే ఆకాంక్షతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే బస్తీ దవాఖానాలు సుస్థి పదేవిధంగా ఈ ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దవాఖానా లలో కనీసం బీపీ బిళ్ళలు, షుగర్ బిళ్ళలు లేకుండా టెస్టులు చేయడానికి పరికరాలు లేకుండా దయనీయమైన పరిస్థితులలో బస్తీ దవాఖానాలలో ఉన్నాయన్నారు.ప్రభుత్వమేమో సంవత్సర వేడుకలను జరుపుకుం టుందని ఏమి సాధించారని, ప్రజలకు ఏమి చేశారని సంవత్సరంలోనే బస్తి దవాఖానాలు కి వచ్చేవారి సంఖ్య తగ్గడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమేనని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం వాళ్ల వైఖరిని మార్చుకొని ప్రజల కోసం పనిచేసే విధంగా ఉండాలని లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్ అంబటి శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-మహారాష్ట్ర, కర్ణాటక ఓన్ ప్లేట్ వాహనాలను తెలంగాణలో అనుమతించకూడదు

-పలువురు రాజకీయ నాయకుల అండదండలతో నిబంధనలకు వ్యతిరేకంగా  ఇతర రాష్ట్రాల ఓన్ ప్లేట్ వాహనాల దందా

-పలుమార్లు విన్నవించిన పట్టించుకోని ఆర్టిఏ ఉన్నతాధికారులు

-వెంటనే సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం



సంగారెడ్డి, డిసెంబర్ 3,  ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఇతర రాష్ట్రాలకు చెందిన ఓన్ ప్లేట్ వాహనాలు సంగారెడ్డి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పలువురు రాజకీయ నాయకుల అండదండలతో స్థానిక డ్రైవర్ల పుట్టగొట్టడం సరైంది కాదని వెంటనే ఆర్టిఏ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్టిఏ కార్యాలయం ముందు నిర్వహించి అనంతరం ఆర్టిఏ అరుణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ ఏ విధమైన ఉపాధి లేక అప్పులు చేసి లైట్ మోటార్ వెహికల్ ట్రావెలర్స్ వాహనాలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న స్థానిక డ్రైవర్ల పొట్ట కొట్టడం కోసం ఇతర రాష్ట్రాలకు చెందినటువంటి ఓన్ ప్లేట్ వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తుంటే ఆర్టిఏ అధికారులు పలువురు రాజకీయ నాయకుల అన్నదండలతో మామూళ్లకు కక్కుర్తి పడి స్థానిక డ్రైవర్ల పుట్టగొడుతున్నారన్నారు స్థానికంగా జిల్లాలో టాక్స్ ప్లేట్ బండ్లు నడుపుతూ అనేక కష్టనష్టాలకు ఓర్చి ట్యాక్స్ లు కడుతున్నప్పటికీ అధికారులు మాత్రం మహారాష్ట్ర కర్ణాటక చెందినటువంటి వాహనాలు తెలంగాణ రాష్ట్రంలో తిరుగుతా ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు ఇప్పటికే ఆన్లైన్ ట్యాక్సీలు ఓలా ఉబర్  వచ్చి స్థానిక డ్రైవర్లకు ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతుంటే మరోపక్క తిరగడం మూలాన వారికి దిన దిన గండంగా డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు ఆర్టిఏ అధికారులకు తమ గోడును వెళ్లబోసుకున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. సెలవు దినాలలో, రాత్రి సమయాల్లో ఈ స్కూల్ కాలేజ్ బస్సులు అద్దెకిస్తున్నారని వారు వాపోయారు. వెంటనేఇతర రాష్ట్రాల ఓన్ ప్లేట్ వానాలను  తెలంగాణ రాష్ట్రంలో తిరగకుండా, స్కూల్ కాలేజీ బస్సులను శుభ లకు వాడకుండా  ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకొని స్థానిక డ్రైవర్లను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లను సమీకరించి ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామని సంబంధిత మంత్రి దృష్టికి ప్రభుత్వం తీసుకెళ్తామని వారు తెలిపారు దీనికి పార్టీ అధికారంలో పూర్తి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ నాయకులు ముక్రమ్ ఆశి రెడ్డి బాబన్న అశోక్ ఖదీర్ పటేల్ దాస్ వెంకట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు .

# ఓల్డ్ బోయిన్పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ మార్కెట్ భవనంలోకి ఎందుకు తరలించలేదు...

-హెచ్ఎంసి ఎన్నికల ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలిస్తారని ప్రజలకు ...

-ఏ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి

బాలానగర్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గంలోని బస్తీ దవాఖానాలో వసతులు, మందుల గురించి మాట్లాడుతున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో గత పది సంవత్సరాలుగా లక్షల రూపాయలు కిరాయి కట్టుకుంటూ నేటికీ అద్దె భవనంలో నడుస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కనే ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించకుండా వేదాలు వల్లిస్తూ నీతులు మాట్లాడుతున్నాడని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలో జరిగిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికల కంటే ముందు మోడల్ మార్కెట్ భవనంలోకి ఓల్డ్ బోయిన్పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలిస్తామని స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాయమాటలు చెప్పారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రైవేటు భవనంలో నుండి ఆసుపత్రిని తరలిస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి ఓట్లను దండుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. కొత్తగా బస్తీ దవాఖానాల్లో హంగామా చేస్తూ మందులు, వసతులు లేవు అంటూ బస్తీ దవాఖానాలో పని చేస్తున్న ఆశ వర్కర్లను “నెల నెలకు జీతాలు తీసుకోవాలని, పని లేకపోతే ఇండ్లలో కూర్చోవాలి కానీ ఇలా మీరు ఏమీ పని చేయకుండా నెల నెల ఇలా జీతాలు తీసుకోవడానికి వస్తున్నారు” అంటూ ఆశా వర్కర్లతో హీనంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని హెచ్చరించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదు,



ఎమ్మెల్యేగా మీరు ఆడిందే ఆట పాడింది పాటగా నడిచింది, అప్పుడు అధికారం నీ చేతుల్లో ఉంది, అధికారులంతా మీ మాటకు జవదాటారు, ఒక ఆసుపత్రిని ఒక భవనంలోకి తరలించలేకపోయావని తీవ్రంగా విమర్శించారు. ఒక ఎమ్మెల్యేకె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరో భవనంలోకి తరలించడం సాధ్యపడకపోతే, ఆసుపత్రిలో చిన్న చిన్న మందు బిళ్ళలు సరఫరాలో ఆలస్యం జరిగితే భూతద్దంలో పెట్టి చూడటం హాస్యాస్పదాన్ని కలిగిస్తుందని తీవ్రంగా విమర్శించారు.

# సాగర సంగం నూతన కార్యవర్గం ఎన్నిక...

-అధ్యక్షునిగా నగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుదర్శన్ సాగర్ నియామకం...

కూకట్ పల్లి, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :

జగద్గిరిగుట్ట సాగర సంగం నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికయింది. అధ్యక్షునిగా నగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారిగా భీమయ్య, స్టీరింగ్ కమిటీ చైర్మన్గా రాము సాగర్ ఎన్నికయ్యారు. మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ సాగర సంగం అభ్యున్నతికి కృషిచేసి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎం రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారులు, ఉపాధ్యక్షులుగా, కే వెంకటేష్ సాగర్, ఎన్ చంద్రశేఖర్ సాగర్, కే రాజేష్ సాగర్, ఎం కృష్ణసాగర్, జి ఆంజనేయులు సాగర్, కెపి శివసాగర్, ఎం సుభాష్ సాగర్, సంయుక్త కార్యదర్శులు గా ఆర్ చంద్రమోహన్ సాగర్, ఎం బాలరాజు సాగర్, తదితరులు ఉన్నారు.

# 7 న సీఎం కప్ క్రీడోత్సవాలు

- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు

చేవెళ్ల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):



తెలంగాణలో ఈనెల 7 నుంచి జనవరి 2 వరకు సీఎం కప్-2024 క్రీడోత్సవాలు జరగనున్నాయి. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చే లక్ష్యంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు తెలిపారు. 36 ఈవెంట్స్ ను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలు జరగనున్నాయి. ఆలోపు ఆన్లైన్ cmcup2024.telangana.gov.in లో పేరు రిజిస్ట్రేషన్ చేసు కోవాలని క్రీడాకా రులకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసిందన్నారు. 10-12 తేదీల్లో మండల స్థాయి, 16-21 తేదీల్లో జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా డాన్యూబ్ ప్రాపర్టీస్ ఫిల్మ్ఫేర్ ఓటీటీ అవార్డ్స్



ముషీరాబాద్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :

భారతీయ ఓటిటి పరిశ్రమను వేడులు ఈనెల 1న డాన్యూబ్ ప్రాపర్టీస్ ఫిల్మ్ఫేర్ ఓటిటి అవార్డ్స్-24ను విజయవంతంగా నిర్వహించిందని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఈవెంట్ వెబ్ ఒరిజినల్ సిరీస్‌లు, చిత్రాలలో అత్యుత్తమ విజయాలను సాధించిందని చెప్పారు. సాయంత్రపు అత్యున్నత పురస్కారాలలో ది రైల్వే మెన్ ఉత్తమ సిరీస్‌ని గెలుచుకోగా, అమర్ సింగ్ చమ్కిలా ఉత్తమ చిత్రం, వెబ్ ఒరిజినల్‌గా ఎంపికైనట్లు చెప్పారు. కామెడీ కేటగిరీలో మామ్లా లీగల్ హై బెస్ట్ సిరీస్, కామెడీగా, భారతీయ కథా కథనాల్లోని వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ విజేతగా నిలిచిందన్నారు. ఈ అవార్డుల్లో నటన, దర్శకత్వం, కథ చెప్పడం, సాంకేతిక కళాత్మకతతో కూడిన 50 విభాగాలను జరుపుకుందన్నారు. నటన విభాగాలలో, రాజ్‌కుమార్ రావు తన అవార్డు గెలుచుకున్న నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయన్నారు. ఇవే కాకుండా ఉత్తమ నటుడు, సిరీస్ సహా అనేక విభాగంలో అవార్డులను ప్రధానం చేసినట్లు చెప్పారు.

# హైవే పై కూరగాయలు అమ్మొద్దు

చేవెళ్ల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం ఆలూరు గేటు వద్ద కూరగాయలు అమ్మేవారిపైకి లారీ దూసుకెళ్లడంతో నలుగురు చనిపోయిన విషయం తెలిసిందే. దీంతో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన బీజాపూర్ హైవే పక్కన కూరగాయాలు అమ్మవద్దని మంగళవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఎవరైనా అమ్మితే రూ.10 వేల జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీలో హెచ్చరించారు. ఇప్పటి వరకు అక్కడ కూరగాయలు, పండ్లు అమ్ముకుంటున్న వారికి చేవెళ్ళ మార్కెట్ యార్డు రైతు బజారులో తగిన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఏమైనా సందేహాలు మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు ఫోన్ నెంబర్లు 9849172564, 9866991078 కూడా అందుబాటులో ఉంచారు.

## మహిళల కోసం ప్రత్యేకంగా లివా మిస్ దివా-24 ఫ్యాషన్ హంట్

**ముషీరాబాద్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**

మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్యాషన్ టాలెంట్ హంట్ లివా మిస్ దివా-24ను ప్రారంభించింది. దేశంలో ఇంతకు ముందెన్నడూ చేయని మార్గదర్శక కార్యక్రమం అని, ఈ పోటీ ఫ్యాషన్ పరిశ్రమలో మహిళల అపారమైన ప్రతిభను జరుపుకోవడం, వారి నైపుణ్యాలను, సృజనాత్మకత, అభిరుచిని ప్రదర్శించడానికి వారికి ప్రతిష్టాత్మక వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. లివా మిస్ దివా-24 మూడు ప్రాథమిక విభాగాలలో వారి సామర్థ్యాన్ని గుర్తించడం ద్వారా ఔత్సాహిక మహిళలను శక్తివంతం చేస్తుందన్నారు. టాప్ మోడల్(లివా మిస్ దివా సుప్రానేషనల్-24), ఫ్యాషన్ డిజైనర్(లివా మిస్ దివా ఫ్యాషన్ డిజైనర్-24), ఫ్యాషన్ కంటెంట్ క్రియేటర్(లివా మిస్ దివా కంటెంట్ క్రియేటర్-24) ప్రతి వర్గం ప్రఖ్యాత నిపుణుల నుండి మెంటర్‌షిప్‌ను కలిగి ఉంటుందన్నారు. పాల్గొనేవారు అసమానమైన మార్గదర్శకత్వం మద్దతును అందుకుంటారనీ, లివా మిస్ దివా-24 అనేది ఒక పోటీ కంటే ఎక్కువ-అందం, ఫ్యాషన్ పరిశ్రమలో మహిళల సాధికారత కోసం ఒక ఉద్యమం అని, ప్రతిభ, పట్టుదల, విశ్వాసంతో ఔత్సాహిక మహిళల కోసం ఒక-స్టాప్ లాంచ్‌ప్యాడ్ గా నిలుస్తుందని చెప్పారు. లివా మిస్ దివా ఫ్యాషన్ ప్రపంచ వ్యాప్తంగా వివిధ కోణాల్లో భారతీయ మహిళలకు ప్రత్యేకంగా అందించే ప్లాట్‌ఫారమ్‌ను అందించడం ద్వారా సృజనాత్మకత, వైవిధ్యం, శ్రేష్ఠతను ప్రోత్సహించే సమగ్ర, సహాయక వాతావరణాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

## సామ్‌కో మ్యూచువల్ ఫండ్ మల్టీ-అస్సెట్ అలోకేషన్ ఫండ్ ప్రారంభం

**-ఈ నెల 4 నుండి 18 వరకు ఎన్ఎఫ్ఓ కోసం సామ్‌కో మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్**

SAMCO MUTUAL FUND | Cutting-edge Systems For Wealth Creation

**ఖుత్బుల్లాపూర్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**

సామ్‌కో మ్యూచువల్ ఫండ్ సామ్‌కో మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్, ఈక్విటీ, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ కమోడిటీ డెరివేటివ్‌లు, గోల్డ్ ఇటిఎఫ్‌ల యూనిట్లు, సిల్వర్ ఇటిఎఫ్‌లు, ఆర్ఈఐటి లు, ఇన్విట్‌ల యూనిట్లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ స్కీమ్‌ను ప్రారంభించినట్లు సామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ విరాజ్ గాంధీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఫండ్ ఆఫర్ లేదా స్కీమ్ యొక్క ఎన్ఎఫ్ఓ డిసెంబర్ 4న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతుందని, డిసెంబర్ 18న ముగుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విరాజ్ గాంధీ మాట్లాడుతూ డైనమిక్ ఇన్వెస్టింగ్ శక్తిని సామ్‌కో విశ్వసిస్తుందని, సాంప్రదాయ స్థిర కేటాయింపుల వ్యూహాలకు భిన్నంగా రియల్-టైమ్ మార్కెట్ పరిస్థితులకు తగ్గట్లు ఉండేలా రూపొందించిన, విశిష్టమైన ఆర్.ఓ.టి.ఎ.టి.ఈ వ్యూహం ఆధారంగా తమ ఫండ్ పని చేస్తుందన్నారు. మార్కెట్ ఒడిదుడు కులను బట్టి వివిధ అసెట్లకు కేటాయింపులు జరపడం ద్వారా స్థిరమైన పనితీరు కనపర్చేందుకు తాము కృషి చేస్తామని, మార్కెట్లు మందగించి నప్పుడు ఇన్వెస్టర్ల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, అప్‌ట్రెండ్స్‌లో అధిక రాబడుల అవకాశాలను గరిష్టంగా అందిపుచ్చుకు నేందుకు ప్రయత్నిస్తామన్నారు. నేడు మార్కెట్లో ఎప్పటికప్పుడు పరిస్థితులు మారిపోతున్న నేపథ్యంలో చురుగ్గా వ్యవహరించడం చాలా ముఖ్యమని అన్నారు.

## ఆశ వర్కర్స్ ల ఆధ్వర్యంలో బాలానగర్ పిహెచ్సి ముందు ధర్నా

**-ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-వేల వేతనం నిర్ణయించాలి.**

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బాలానగర్ పిహెచ్సి ముందు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆశా వర్కర్స్ యూనియన్ అనిత, సబియా లు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా 2023 అక్టోబర్ లో హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించడం జరిగిందని అన్నారు. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి, కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని, వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. నిరంతరం ఆందోళనా- పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలు గురవుతున్నారు. లెప్రసి, పోలియో పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి, పిఎఫ్, ఈఎస్ఐఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న జూలై 30న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు నిర్ణయించాలి. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. ఆశాలకు 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలి. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. ఆశాలకు పూనమ్ క్లాత్తోతో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. 2021 జూలై నుండి డిశెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. 2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి. జిల్లా అధికారులు ఆశాలతో స్పూటమ్ డబ్బాలను మోపించకూడదని పైనుండి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలి. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్రూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలి. ఈ డిమాండ్ లను పరిష్కరించని యెడల ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వాతి, పుష్ప, మౌనిక, ప్రవంతి, వినోద, సిద్దిక, మంజుల, అఫ్రీన్, కల్పన, కవిత, స్వరూప, జ్యోతి, సోని, రాజకుమారి, నవనత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో దవాఖానాలలో పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించలేకపోతున్నారు....

**-ఫతేనగర్ డివిజన్ లో బస్తి దవాఖానాలను సందర్శన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్....**



**బాలానగర్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి బస్తీ దవాఖానాలలో నిరు పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించలేకపోతున్నారని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి ఆదేశాల మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని జింకలవాడ, ఇందిరా గాంధీపురంలో ఉన్న బస్తీ దవఖానాలను స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హాస్పటల్లో సందర్శించినప్పుడు రోగులకు సంబంధించిన కనీసం టాబ్లెట్స్ గాని, షుగర్ టెస్టులు చేయడానికి కావలసిన పరికరాలు ఏవీ అందుబాటులో లేవన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోజు 200 నుండి 250 మంది రోగుల సంఖ్య ఉండేదని, మందులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగుల సంఖ్య 30 నుంచి 50కి పడిపోయిందని అన్నారు. కేసీఆర్ ఒక మంచి ఆలోచనతో పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే ఉద్దేశ్యంతో బస్తీలో ప్రజలు హాస్పటల్ కు వెళ్లే కనీస ఆరోగ్య పరీక్షలు చేసుకునే ఆర్థిక స్తోమత లేక వారి వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని ఉద్దేశంతో బస్తీలలో దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి బస్తీ దవాఖానలో కనీసం జలుబు, దగ్గు, బీపీ టాబ్లెట్లు కూడా లేకుండా షుగర్ టెస్ట్ చేయడానికి పరికరాలు లేకపోవడంతో పరిస్థితి ఏ విధంగా ఉందనేది అర్థం చేసుకోవాలని అన్నారు. రేవంత్ సర్కార్ ఆధ్వర్యంలో బస్తీ దవాఖానలను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి కాబట్టి అతి త్వరలో దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని, లేని యెడల పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించాలంటే సీసీ కెమెరాలు ఎంతో అవసరం...

-యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి...
-మహిళలకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే 100కు సమాచారం అందించాలి...
-బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు...

బాలానగర్, 03 (ప్రజా జ్యోతి) :



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవి టెంపుల్ ఏర్పాటు చేసినా 15 సీసీ కెమెరాలను బాలానగర్ సీఐ నరసింహా రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్, పిసి రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మునిరాజు, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, హనుమంత్, గోపాల్ కృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవుదినంగా దేశవ్యాప్తంగా ప్రకటించాలి

-ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

సంగారెడ్డి, డిసెంబర్ 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-




మంగళవారం నాడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద ప్రత్యేక వేష భాషా సాంస్కృతి సాంప్రదాయం, జీవన విధానం కలిగి 29 రాష్ట్రాలలో ఏకైక లంబాడ భాషలో మాట్లాడే జాతి లంబాడ జాతి అలాంటివారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసి బంజారాలను చైతన్యపరిచి దశ దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియజేసిన బంజారాల మార్గదర్శి మతమార్పిడులను అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రక్షించడం బంజారాలను భక్తి మార్గంలో నడిపించిన బంజారాల ఏకైక గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవుదినంగా దేశవ్యాప్తంగా ప్రకటించాలని, బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ కు భారతరత్న ప్రకటించాలని, దేశవ్యాప్తంగా గిరిజనులను ఒక కేటగిరీలో కలపాలని, గోర్ బోలిని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని, హతిరం బాబాజీ ఆస్తులను కాపాడాలని డిమాండ్లతో నిర్వహించిన ధర్నా కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు శంకర్ పవర్,మాజీ పార్లమెంట్ మెంబర్ ఉమేష్ జాదవ్, మాజీ శాసనసభ్యులు బాబురావు,లు హాజరై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో శ్యాంనాయక్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కిషన్ సింగ్, అమర్ సింగ్ పవర్, సభవత్ రాజు నాయక్ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ చందర్ నాయక్, దుండిగల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సూర్యం చౌహన్, గబ్బర్, ప్రవీణ్ నాయక్ లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

చేవెళ్ల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):




ఆలూరు గేటు వద్ద జరిగిన లారీ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పొలంలో పండించిన కూరగాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారి పైకి లారీ దూసుకు రావడంతో నలుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రభుత్వము మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియో వెంటనే ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున వారు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. హైదరాబాద్ బీజాపూర్ హైవే పైన నిమిషానికి 55 నుంచి 60 వాహనాలు వెళుతూ ఉంటాయి సుమారు 90 సంవత్సరాల క్రితం నిజాం నవాబు అనంతగిరి అడవులలో వేటకు విడిదికి వెళ్ళటానికి అనేక మలుపులతో వేసిన రోడ్డుగానే ఉన్నది. ఈరోజు అద్భుతమైన టెక్నాలజీ వ్యవస్థ ఉన్నత అధికారుల మొద్దు నిద్ర ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లనే రోజు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేకమంది గాయపడుతున్నారు చనిపోతున్నారు అధికారులు పోలీసులు ఎక్కడెక్కడ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయో అక్కడ ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఇకనైనా కళ్ళు తెరవాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సత్తి రెడ్డి, గీత పని వాళ్ళ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, సత్యనారాయణ, పాల్గొన్నారు

## దివ్యాంగులకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

-మధు యాష్కీ గౌడ్



ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు దివ్యాంగులతో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గడిపారు. వారితో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారి అందరిని సన్మానించి వారికి ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉండి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. దివ్యాంగుల సంఘం ప్రతినిధులు పూల నాగరాజు,వంశరాజ్ రామచంద్ర, రాతి కింది అంజి గౌడ్, గోగుల రమేష్, భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆశ వర్కర్ల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు నాయకులు బ్రహ్మయ్య, చందునాయక్
- ప్రజారోగ్యానికి ఆశ వర్కర్ల సేవలు మెరుగైనవి
- సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాసుపత్రిలో వినతి



యాచారం, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వాలు నిర్వహించే అనేక ఆరోగ్య భద్రత కార్యక్రమాల్లో పాల్గొంటూనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య వివరాలను తెలుసుకొని ఎప్పటికప్పుడు సమాచారం అందించే ఆరోగ్య వారధులు, ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ అన్నారు. ఆశ వర్కర్లు తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులకు వినతి అందజేశారు. అనంతరం బ్రహ్మయ్య చందు నాయక్ మాట్లాడారు ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ప్రజారోగ్యానికి మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు. లెప్రసీ సర్వే కోసమై ఆశా వర్కర్లకు శిక్షణను ప్రారంభించారని సర్వే చేయాలన్నా నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రెండేళ్ల లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాలు వెంటనే చెల్లించాలన్నారు. ఆశలపై అధికారులు వేధింపులు నియంత్రించాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశా వర్కర్ల న్యాయబద్ధమైన డిమాండ్లు అన్నిటిని నెరవేర్చాలని లేని క్రమంలో వారిని సంఘటితం చేసి పోరాటాలకు సిద్ధం కాక తప్పదన్నారు. కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాకు బుధవారం ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు

ఏకసభ్య విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి మెదక్ జిల్లా (సంగారెడ్డి మెదక్ మరియు సిద్దిపేట ) పరిధిలో బహిరంగ విచారణ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్, కమిషన్ సభ్యులు వినతులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కులాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై తమ తమ వినతులను అందించాలని షెడ్యూల్ కులాల సంఘ నాయకులను కోరారు.

## శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం మద్దిమడుగు గ్రామంలో స్వయంభూగా నల్లమల్ల ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ మద్దిమడుగు ఆలయ చైర్మన్ దేశవత్ రాములు నాయక్, చందు నాయక్ వెంకట్రామ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో పాటు బొకే అందించే ఘనంగా సత్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్యమడుగు ఆలయ చైర్మన్ దేశవత్ రాములు నాయక్, నాయకులు చత్రు నాయక్, మద్దిమడుగు ఆలయ ఈవో రంగాచారి అర్చకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా ఉంటా

**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)



దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజశేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రపంచ దివ్యాం గుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు మనోధైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని వైకల్యాన్ని అధిగమించి రాణిస్తూ ఆర్థిక ప్రయోజకులుగా మారాలని ఇందిరమ్మ ఇండ్లలో నాలుగు శాతం నుండి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# హైవే పనులు ప్రారంభమయ్యాయి

- **చేవెళ్ల పరిగి ఎమ్మెల్యేలు యాదయ్య, రామ్మోహన్ రెడ్డి**
- **ఆలూరు గేటు వద్ద లారీ ప్రమాదం పట్ల చింతిస్తున్నాం**
- **మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం**

చేవెళ్ల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):



అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు హైదరాబాద్ బీజాపూర్ హైవే విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని చేవెళ్ల పరిగి ఎమ్మెల్యేలు యాదయ్య రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిన్న ఆలూరు గేటు వద్ద జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యేలు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ తో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలూరు గేటు వద్ద జరిగిన యాక్సిడెంట్ దురదృష్టకరమని ఈ సంఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తు వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటిస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు నేషనల్ హైవే అథారిటీ నుంచి 2 లక్షలు రైతు బీమా కింద ఐదు లక్షలు ఎగ్జిబిషన్ ప్రకటించామని ప్రభుత్వం నుండి మరింత సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత పదిహేను టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న హైవే రోడ్డు పూర్తి చేయాలనే చొరవ తీసుకోలేదన్నారు. రోడ్డుకు ఇరువైపుల చెట్లు తీయొద్దని కోర్టులో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసులు వేసినప్పుడు గత ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి కాకుండా కేసీఆర్ చొరవ తీసుకోలేదని రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరఫున కోట్లు కేసు వాదించి ఎత్తివేయించారన్నారు. మరెన్నో ఎన్జీవో వాళ్ళు మరిన్ని కేసులు వేసినప్పుడు కోర్టులో ప్రభుత్వం తరఫున వాదించి కోర్టు అనుమతితో నవంబర్ 28 నుంచి తక్షణమే రోడ్డు ప్రారంభం చేయడం జరిగిందన్నారు. గత నెల 28న మొయినాబాద్ మండలంలోని మృగవని పార్కు వద్ద కనక మామిడి వద్ద ముడిమ్యాల వద్ద వంపులు జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఒక కే స్పిన్నింగ్ ఉన్నప్పటికీ కొన్ని విస్తరణ పనులు అనుమతి తీసుకుని పనిచేస్తున్నామని మిగతా వాటిని చేదించి కేసు క్లియర్ చేసుకుని రోడ్డు పనులు పూర్తి స్థాయిగా ప్రారంభిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై నిందలు వేయకుండా మీరు గత ప్రభుత్వంలో ఏం చేశారు చెప్పాలన్నారు.

**చనిపోయిన కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం**

ఆలూరు స్టేజి వద్ద జరిగిన లారీ ప్రమాదంలో చనిపోయిన నలుగురు కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఒక్కొక్క కుటుంబానికి 20,000 చొప్పున తన తరపున మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ తాజా సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బెగరీ రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో అఖిల పక్ష పార్టీల ధర్నా

- **హైవే పనులు వెంటనే ప్రారంభించాలన అఖిలపక్ష పార్టీల నాయకులు**
- **రోడ్డు ప్రమాదలకు నిరసిసనగా నాయకుల ర్యాలీ ధర్నా**
- **నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు**

చేవెళ్ల డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):



హైదరాబాద్ బీజాపూర్ రహదారి అంటేనే నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదివారం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దంపతులు సోమవారం కూరగాయల వ్యాపారులపైకి లారీ దూసుకు రావడంతో నలుగురు మృతి చెందారు. ఇరుకురోడ్డులో జరుగుతున్న ప్రమాదాల వల్ల ప్రజలు చనిపోతున్నారు. ఈ ఘటనతో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్లలో ర్యాలీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. హైవే నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణ పనుల్లో జరుగుతున్న ఆలస్యానికి సమాధానం కావాలంటూ గంట పాటు హైవే పై బైఠాయించారు. రెండు రోజులుగా జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్య చేవెళ్ల పార్లమెంటు కేంద్రంలో పోలీసులు భారీగా మోహరించారు. అఖిలపక్షాలు చేపట్టిన ధర్నా ముగిసే వరకు పోలీసులు ట్రాఫిక్ ను మళ్లించారు. దీంతో స్థానిక అధికారులు ఆర్డీవో ఎమ్మార్వో ధర్నా కేంద్రానికి చేరుకున్నారు. అఖిలపక్ష నాయకులతో ఆర్డిఓ మాట్లాడుతూ... హైవే నిర్మాణ పని ఆలస్యానికి సంబంధించి ఆర్ డి ఓ మాట్లాడుతూ... జాప్యతకు ప్రధాన కారణం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 2021లో సామాజికవేత్త తేజపు బాలాంతరం వేసిన కేసే కారణమన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ - మన్నెగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దాదాపు 900 మర్రిచెట్లు తొలగించడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని వేసిన పిటిషన్ విచారణ అనంతరం ఫైనల్ తీర్పు రానుందని ఈ నెల 16న ఇయరింగ్ ఉందన్నారు. సమస్య పరిష్కారం కోసం ఇయరింగ్ రోజున అఖిలపక్ష సభ్యుల బృందం రోడ్డుపై జరుగుతున్న యాక్సిడెంట్ ల పోలీస్ కేసుల వివరాలు పెరిగిన రద్దీ ప్రస్తుత రోడ్డు పరిస్థితి గురించి గ్రీన్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇందుకు అఖిలపక్ష బృందంతో కలిసి ఆర్డిఓ వస్తానన్నారు. మృత్తుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని అఖిలపక్ష సభ్యులు కోరగా రోడ్ అండ్ ట్రాన్స్పోర్ట్ నుంచి 50 వేల ఎక్స్గ్రేషన్ లో వస్తుందని, హైవే అథారిటీ నుంచి 2 లక్షలు రైతు బీమా నుంచి ఐదు లక్షలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి భాధిత కుటుంబాలకు అన్ని విధాల సహకరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నేషనల్ హైవే డిపార్ట్మెంట్ కౌంటర్ వేయగా సామాజికవేత తేజపు బాలాంతరం వేసిన కేసు కొట్టివేస్తూ దేశంలోని పర్యావరణ శాఖ అనుమతితో రోడ్డు నిర్మించుకోవచ్చునని తీర్పుని చ్చిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నేషనల్ హైవే పర్యావరణ శాఖ డిసెంబర్లో అనుమతి కోరడం జరిగిందన్నారు. అందుకు పర్యావరణ శాఖ ఫిబ్రవరిలో అనుమతించగా సామాజికవేత్త తేజపు బాలాంతరం తిరిగి జనవరిలో ఓ యు నెంబర్ 262/2024 కేసు ఫైల్ చేసి స్టే తీసుకున్నారని తెలిపారు. ఈ కేసు తిరిగి ఈనెల డిసెంబర్ 16న ఫైనల్ ఇయర్ రింగ్ ఉందని రాష్ట్ర ప్రభుత్వం తరపున నేషనల్ హైవే డిడి నేను (ఆర్ డిఓ) చెన్నై వెళుతున్నామన్నారు. తనతోపాటు అఖిలపక్ష సభ్యులు చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్ కు రావాలని కోరారగా అందుకు అఖిలపక్ష సభ్యులు అంగీకరించి ధర్నా విరమించారు. 16 వ తేదీన తీర్పు ఏదైనా సరే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని లేకపోతే మేమే చందాలు వేసుకొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికి రోడ్డు పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాల

**-బిజెపి నాయకులు ఎమ్మార్వోకి వినతి పత్రం**

**మొయినాబాద్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**



మొయినాబాద్ మండలంలోని సమస్యలపైన మరియు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలంలో ఏవిధంగా ఆరు గ్యారటీలతో ప్రజలను మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది అని అదేవిధంగా అభివృద్ధి పైన ఈరోజు మండల బీజేపీ అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ నుండి మొయినాబాద్ మండల కేంద్రం వరకు అక్కడినుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎలక్షన్లో ఇచ్చిన హామీలను. గ్యారెంటీలను నెరవేర్చకుండా. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ కొనసాగుతుంది. 111 జిఓ పేరు చెప్పి మొయినాబాద్ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు. డిగ్రీ కళాశాల లేదు. మొయినాబాద్ మండల పేద విద్యార్థులు. పై చదువులు చదువుకోడానికి అవస్థలు పడుతున్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు గుంతల మాయమై. ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. 58 సంవత్సరాలు పైబడిన కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా ఒక నెలలో పూర్తి చేస్తామని చెప్పి. అధికారంలోకి వచ్చింది. సంవత్సరమైనా గాని ఇంతవరకు రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. ఇల్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎవరికీ కేటాయించలేదు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని గుర్తించి తక్షణమే. 6 గ్యారెంటీలు నెరవేర్చాలి. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ ,స్టేట్ కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, బీజేకేఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, బీజేవైఎం రాష్ట ప్రధానకార్యదర్శి గణేష్ ,సుధీంద్ర ,బీజేకేఎం జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి ,సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు యాదయ్య యాదవ్ ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ,ఓబీసీ అధికార ప్రతినిధి వెంకటేష్ ,వివిధ మోర్చాల అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, శ్రీకాంత్ ,అశోక్ యాదవ్ ,సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మాడి మాధవరెడ్డి, మెన్ రెడ్డి, బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి,వన్నాడ శివకుమార్ ,రవీందర్ రెడ్డి, జగపతి యాదవ్ ,దానయ్య, దయాకర్, ప్రవీణ్, భాను ,చిట్టి, ప్రశాంతి, ముకుందం ,దశరథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్కల అనంత స్వామి ముదిరాజ్ ఆధ్వర్యం లో 18 కలశం ల అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

**-హాజరైన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..**

**మల్లంపేట్,డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**



దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలో గల మల్లం పేట్ లోని పోచమ్మ దేవాలయం ప్రాంగణం లో మంగళవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహపడి పూజ అంగరంగవైభవంగా జరిగింది.24 వ వార్డ్ కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ (మాజీ సర్పంచ్) ఆధ్వర్యం లో 18 కలశం ల అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహొత్సవాన్ని నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాన్ని మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి,బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ గురుస్వామి తాంత్రిక పూజలతో నిర్వహించారు. హరి హర నందన భజన మండలి ప్రవీణ్ గురుస్వామి ఆధ్వర్యం లో పాటలు అందర్నీ ఆకర్షించాయి.అయ్యప్ప స్వామి నామ స్మరణ తో పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. 1342నవషుఎ ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, దుండిగల్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి కృష్ణవేణి దంపతులు కౌన్సిలర్ శంబీ పూర్ కృష్ణ,అమర్నాథ్ మాజీ సర్పంచ్,24వ వార్డ్ అధ్యక్షులు రమేష్,25వ వార్డ్ అధ్యక్షులు లక్ష్మణ్, నరసింహం, శ్రీనివాస్, కోటేశ్ బి.ఆర్.ఏస్.పార్టీ సామాన్య కార్యకర్త, గురుస్వాములు దాదే శ్రీనివాస్ ముదిరాజ్,శివశంకర్ ముదిరాజ్,బజగం శ్రీనివాస్ గుప్త, నరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కార్పోరేట్లు, కౌన్సిలర్స్, మాజీ సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవో ప్రతినిదిపై కేసు నమోదు చేయాలి

**– చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష పార్టీల నాయకులు**

**చేవెళ్ల డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):**



నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసిన ఎన్జీవో ప్రతినిధి తేజ పై కేసు నమోదు చేయాలని చేవెళ్ల పోలీస్ స్టేషన్లో అఖిలపక్ష పార్టీల నాయకులు సీఐ భూపాల్ శ్రీధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజాపూర్ రహదారి పక్కన ఉన్న మర్రి చెట్లను తొలగించొద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఓ ఏ 242 కేసు వేసి మరల 262/2024 తో హైదరాబాద్ బీజాపూర్ రహదారి విస్తరణ పనులకు అడ్డు తగులుతున్న ఎన్జీవో ప్రతినిధి తేజపు బలాంతరం పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న అతనిపై క్రిమినల్ కేసు చేసి అరెస్టు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నామని అన్నారు. ఈ హైవే రోడ్లపై నిత్యం ప్రమాదాలు ఎన్జీవో ప్రతినిధులకు కనబడడం లేదా అని అన్నారు. ఎంతోమంది ప్రాణాలు పోతుంటే చెట్లను నరకొద్దని కేసు వేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఎన్జీవో ప్రతినిధి కేసు వాపస్ తీసుకుని విస్తరణ పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, అనంత్ రెడ్డి, సామ మాణిక్య రెడ్డి, జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ గౌడ్, కృష్ణమోహన్, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో వివిధ సంఘాలకు 3 కోట్ల 85 లక్షల 90 వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలో విద్యా వైద్యం వ్యవసాయ రంగాలపై దృష్టి సాధించడంతోపాటు ప్రజల కనీస అవసరాలను పరిష్కరించడం జరిగిందని, మునిసిపాలిటీలో ప్రతి కాలనీలో రహదారులను ఏర్పాటు చేయడం జరిగిందని,త్వరలోనే జిల్లా కేంద్రంలో 550 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మునిసిపల్ సిబ్బందికి సేఫ్టీ దుస్తులను పంపిణీ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి కార్మికుల యోగక్షేవాళ్ళు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కాలనీలో సిసి రహదారులు మంజూరు

**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రతి కాలనీలో సిసి రహదారులను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని 21 అవార్డులో కౌన్సిలర్ హరిహరన్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్ల పనులను ఆ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని ప్రజల సౌకర్యం కోసం సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, కాలనీలలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తీగల సునీంద్ర,బుచ్చన్న యాదవ్, జక్కరాజు, కావలి శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ సర్కార్

**– రాష్ట్రవ్యాప్తంగా 213 108 అంబులెన్స్ వాహనాల ఏర్పాటు**

**– అంబులెన్స్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**




**వనపర్తి, డిసెంబరు 03 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రజలకు అత్యవసరంగా ఉపయోగపడే 108 అంబులెన్స్ సేవలను ప్రజలకు ఇంకా చేరువ చేయాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 213 కొత్త అంబులెన్స్ ఏర్పాటు చేసిందని, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తికి నూతనంగా ఏర్పాటైన నాలుగు అంబులెన్సులను మంగళవారం ఎమ్మెల్యేనే స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ 108 అంబులెన్స్ సర్వీస్ లను వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం శ్రీరంగాపురం, పెద్దమందడి, వనపర్తి పట్టణంలో వినియోగంలో ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ యొక్క అంబులెన్స్ సర్వీస్ లను నియోజకవర్గ పరిధిలోని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఆస్పత్రి సూపర్ టెంట్ రంగారావు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి వైద్యాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందాం..

**– ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి టౌన్, డిసెంబరు 03 (ప్రజా జ్యోతి)**

వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయంలోని ఆంజనేయ స్వామిని మంగళవారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పూల బొకేలు ఇచ్చి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్క సంవత్సరం పూర్తి కావడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు 10 లక్షలు ఆరోగ్య బీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కి గ్యాస్ సిలిండర్ రెండు లక్షల రుణమాఫీ 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హాస్టల్లు పునరుద్ధరణకు చర్యలు





**-స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**

**-పాడిపంటల్లాగానే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నాయి**

**-టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**

**-ఇందిరా మహిళా శక్తి పథకం కింద 8 గ్రూపులకు రెండు కోట్ల పాయలు ... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, డిసెంబర్ 3,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు అనుసంధానంగా ప్రజా కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటుంన్నారని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు . ప్రజాపాల విజయ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అంబేద్కర్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో మంగళవారం అర్బన్ దే కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం తో ముందుకెళ్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. -యువతకు నిరుద్యోగులకు 50 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత భారతదేశంలో ఈ రాష్ట్రానికి తప్ప ఎక్కడా లేదని పేర్కొన్నారు .గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో లక్ష పైగా ఉద్యోగాలు ఇవ్వలేకపోయారన్నారు. -నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 52 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ 4000 రూపాయల పింఛన్లను కూడా అతి త్వరలో నే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు . టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మీద 7 లక్షల కోట్లకు, ఒక సంవత్సరానికి కట్టిన కిస్తు 60 వేల కోట్ల రూపాయలన్నారు. ఒకవేళ అవే గనుక మిగిలి ఉంటె ఈవేళ మహిళలకు ఇచ్చేటువంటి 2500 పథకం, అయిపోతుండే అదేవిధంగా 4000 రూపాయల పింఛన్ కూడా పూర్వపుతా ఉండే, దాంతోపాటు ఇంకా ఎన్నో పథకాలు అమలై ఏది ఉండేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు కిస్తీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కారు చెల్లిస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాం సంవత్సరంలోపే రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. అలాగే వచ్చేయడాదిలో 7500 రుణమాఫీ చేయబోతున్నామన్నారు. పేద విద్యార్థులకు ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని అన్నారు . గత పది సంవత్సరాలలో స్పోర్ట్స్ అనేదే లేకుండా గత పాలకులు చేశారన్నారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. - స్పోర్ట్స్ స్కూల్ లను తీసుకురాబోతున్నామని, స్పోర్ట్స్ అకాడమీలను పెంచుతున్నామని అన్నారు. -స్పోర్ట్స్ హాస్టల్లో కూడా పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామన్నారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... పాడిపంటల్లాగానే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నందున ప్రతి ఇంటా ప్రజాపాలన విజయోత్సవాలు ఒక పండుగలా జరుపుకోవాలని అన్నారు . మహిళ ఆర్థికంగా ఎదిగితేనే ఇల్లు ,ఊరు ,దేశం బాగుపడుతుందన్నారు . ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వంపై చెప్పుడు మాటలు వినవద్దని అన్నారు. మహిళా సంఘాలకు తోడ్పాడునందించే విధంగా ప్రభుత్వం పథకాలను రూపొందించింది అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానిది అందుకు అనుగుణంగా మహిళలు సొంతంగా వ్యాపార యూనిట్స్ లను నెలకొల్పి అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహిళలు ముందుకు వచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం కింద యూనిట్స్ నెలకొల్పి ఉపాధి పొందాలన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా శక్తి గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ తోడ్పాటున అందించాలని అన్నారు . పట్టణ పట్టణాన్ని శుభ్రంగా ఉంచే విధంగా సహకరించాలని పట్టణంలో పచ్చదనం అభివృద్ధి పరచడంలో ప్రజలు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం కింద 8 గ్రూపులకు రెండు కోట్ల పాయలను , 24 మంది వీధి వ్యాపారులకు ఐదు లక్షల రూపాయల చెక్కులను అందించారు. ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులను సన్మానించారు, మహిళా శక్తి సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్, వార్డ్ కౌన్సిలర్లు, మహిళా శక్తి సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన భూటాన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్

**– తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు**

**కే.నర్సింగరావు**



**ముషీరాబాద్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :**

నవంబర్ 28 నుండి డిసెంబర్ 3 వరకు ఇంటర్నేషనల్ స్టడీ టూర్ మొదటి సారి భూటాన్‌లో నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. జ్ఞానం పెంపొందించుకునేందుకు ఎలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ మేరకు మంగళవారం టూర్ ముగించుకొని హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కే.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కేవీ రమణ మూర్తి, బి.దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి.నాగరాజు, సీనియర్ సభ్యులు తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## అనేక ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా అనిపించడం లేదు

**-అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్లు తక్షణమే ప్రారంభించాలి**
**- చేవెళ్ల నియోజకవర్గ ప్రజల ప్రాణాలు కాపాడండి**
**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి**

మొయినాబాద్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)

అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు తక్షణమే రోడ్లులు ప్రారంభించాలని.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి భీమ వ్యక్తం చేశారు. పనులు ప్రారంభం అయ్యేవరకు ఆందోళనలు అగవు పార్టీలకతీతంగా ఉద్యమిస్తాం ప్రజల ప్రాణాలు కాపాడుదాం. బీజాపూర్ హైవే పై నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలను పట్టించుకోవాలని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని పెద్ద ఎత్తున ఆల్ పార్టీ నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహిస్తున్నారు ప్రజల ప్రాణాలు పోతున్న అటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నారు అని వారు మండిపడ్డారు.రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే రోడ్లపై పెద్ద ఎత్తున నిరసనలకు కార్యక్రమాలకు పడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి,, జీవంత్ గారు, జగన్మోహన్ రెడ్డి, దా రెడ్డి వెంకటరెడ్డి, రావుఫ్, మాణిక్ రెడ్డి, సుధాకర్ యాదవ్,డప్పు రాజు,భాస్కర్, షాబాద్ ప్రవీణ్, ఖయ్యూం, ఆంజాద్, రాజు, షరీఫ్, రవి, షఫీ, చిన్న, నరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు. పనులు ప్రారంభం అయ్యేవరకు ఆందోళనలు అగవు



పార్టీలకతీతంగా ఉద్యమిస్తాం ప్రజల ప్రాణాలు కాపాడుదాం. బీజాపూర్ హైవే పై నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలను పట్టించుకోవాలని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని పెద్ద ఎత్తున ఆల్ పార్టీ నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహిస్తున్నారు ప్రజల ప్రాణాలు పోతున్న అటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నారు అని వారు మండిపడ్డారు.రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే రోడ్లపై పెద్ద ఎత్తున నిరసనలకు కార్యక్రమాలకు పడతామని డిమాండ్ చేశారు లిఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి,, జీవంత్ గారు, జగన్మోహన్ రెడ్డి, దా రెడ్డి వెంకటరెడ్డి, రావుఫ్, మాణిక్ రెడ్డి, సుధాకర్ యాదవ్,డప్పు రాజు,భాస్కర్, షాబాద్ ప్రవీణ్, ఖయ్యూం, ఆంజాద్, రాజు, షరీఫ్, రవి, షఫీ, చిన్న, నరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ నిజాయితితో విధులు నిర్వర్తించి వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి జిల్లా ఎస్పీ డి. జానకి

జడ్చర్ల డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)




పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ జానకి అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 169 మంది లో 117 మంది సివిల్ కానిస్టేబుళు ,, 38 మంది సివిల్ మహిళ కానిస్టేబుళ్లు, 52 మంది ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు, 09 మంది ఆర్మ్‌డ్ మహిళ కానిస్టేబుళ్లు, 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన కానిస్టేబుళ్ళతో మంగళవారం జడ్చర్ల లోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో పోలీసు విధులుగురించి, క్రమశిక్షణ తదితర అంశాల పై ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని మీరు పోలీస్ కాక ముందు బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కుప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణ , నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, మహబూబ్ నగర్ జిల్లాకు, తెలంగాణ పోలీస్ కు, మంచి పేరు తేవాలని ఎస్పీ కోరారు.సంపాదన రావడం అనేది మనకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది, కానీ అదే సమయంలో బాధ్యత కూడా పెరుగుతుందని. డబ్బును నీళ్లలా ఖర్చు చేయడం కాదు, అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతలను నిర్ణయించి, కొంత భాగాన్ని భవిష్యత్తు కోసం పొదుపు చేయడం చాలా ముఖ్యం. ఆర్థిక శ్రేయస్సు కోసం మంచి ప్లానింగ్ అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ, సురేష్ కుమార్, డిటిసి డి.ఎస్.పి నర్సింలు, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఐటీ కోర్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి

**-ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి**



జగదేవపూర్, డిసెంబర్03(ప్రజాజ్యోతి)

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. జగదేవ్ మండలం దౌలాపూర్ గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులందరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు ప్రతి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులను నియమించాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కుల గణన లో పాల్గొన్న ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన పారితోషకంతో పాటు, సెలవు రోజుల్లో పనిచేస్తే సిసిఎల్ఎస్ ను మంజూరు చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్లు ఎస్ జి టి ల మధ్య వేతన అంతరాన్ని తగ్గించాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల మంజూరు ఉత్తగులను వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ టై బెల్టు షూ తో పాటు రెండు జతల యూనిఫార్మ్ తో పాటు, స్పోర్ట్స్ యూనిఫార్మ్ కూడా పంపిణీ చేయాలని మహిపాల్ రెడ్డి కోరారు ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావు, రాష్ట్ర గౌరవ సలహాదారు పద్మా రెడ్డి ఎస్జీటీ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీరాం శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ మల్లికార్జున్ మొయినుద్దీన్ ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చక్రధర్ గౌడ్ పై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

సిద్దిపేట ప్రజాజ్యోతి:

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం, నంగునూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి,నాయకులు ఎల్లారెడ్డి, శ్రీకాంత్ గౌడ్ లు మాట్లాడుతూ . ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని చక్రధర్ కు హరీష్ రావు గురించి కనీసం మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. నేర చరిత్ర, క్రిమినల్ చరిత్ర కలిగిన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న కనీసం ఒక్క నామినేట్ పోస్టు కూడా సిద్దిపేటకు ఇవ్వలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పై అసత్య ఆరోపణలు, అబద్ధాలు మాట్లాడిన వారికి ఇస్తామని వారికి పోటీ పెట్టినట్లుగా కాంగ్రెస్ నాయకులు సిద్దిపేటలో వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. తన తోటి స్నేహితుడి భార్యను సోదరి లా భావించాల్సింది పోయి తనపై అత్యాచారయత్నం చేసిన చక్రధర్ మరొకసారి హరీష్ రావు పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సిద్దిపేట పేరు తీసే చక్రధర్ గౌడ్ సిద్దిపేట పై ప్రేమ ఉంటే సిద్దిపేట నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తరలించకపోయినా వెటర్నరీ కాలేజీని తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు అంటే ఏంటో సిద్దిపేట ప్రజలకు కాకుండా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని మచ్చలేని హరీష్ రావు పై నిరాధార ఆరోపణలు చేసే ముందు చక్రధర్ గౌడ్ తన నేరచరిత్ర గురించి ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని విమర్శించారు .ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు హరీష్ రావు పై చేసిన ప్రజలు వాటిని నమ్మరని తెలిపారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు మెరుగు మహేష్, మాజీ సర్పంచ్ లు లింగం, నరేష్ గౌడ్, నాగుల ప్రశాంత్ గౌడ్, రమేష్, సాయి ప్రేమ్, నాగరాజు, సాయి చరణ్ గౌడ్ పాల్గొన్నారు.

## బోగస్ హామీలతో గద్దెనిక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం



**నంగునూరు ప్రజాజ్యోతి :**

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ అన్నారు మంగళవారం పాలమాకుల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణగా కాకుండా అనారోగ్య తెలంగాణగా తెలంగాణ రాష్ట్రాన్ని మారుస్తున్నారని అలాగే స్వచ్ఛమైన రాష్ట్రాన్ని రోగాల బాట పట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గ్రామంలో పట్టణాల్లో పారిశుధ్యం పూర్తిగా విఫలమైందన్నారు రైతుబంధు రైతులకు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు అలాగే రైతుల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండానే చేశామని గొప్పలు చెప్పుకుంటున్నామన్నారు బ్లీచింగ్ క్లోరినేషన్ మార్చి ప్రజలకు రోగాలు తెచ్చిపెడుతున్నారని ప్రజల ఆరోగ్య స్థితిగతుల గురించి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలుసుకొని సర్వేలు నిర్వహించి అప్పటికప్పుడు మందులు చికిత్స ఇచ్చే వారన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కంటి వెలుగు పథకం ఎక్కడ పోయిందన్నారు పేరుకే 10 లక్షల ఆరోగ్య భీమా ఆస్పత్రిలోకి వెళితే అంతా డ్రామా ఆస్పత్రులకు డబ్బులు చెల్లించకపోవడంతో రోగులను పట్టించుకోవడం లేదన్నారు సర్కారు హాస్పటల్ల ను ప్రజలు పూర్తిగా విస్మరించారు టిఆర్ఎస్ ప్రభుత్వం లో అబ్బాయి పుడితే 12000 అమ్మాయి పుడితే 13000 ఇచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీమును కూడా ఎత్తివేయడం జరిగిందన్నారు దీంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత వల్ల వైద్య సేవలు నిలిచిపోయాయని తరగతు సర్కార్లో పేదవారి ఆరోగ్యానికి భద్రత కరువైంది అన్నారు.

## విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**రాయపోల్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి**

బిఆర్ఎస్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ వి నాయకత్వం ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ పట్టణ పరిధిలోని ఎం జె పి లింగరాజపల్లి మరియు కేజీబీవీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. హాస్టల్ వసతి మరియు ఆహారం సంబంధించిన అంశాలను తెలుసుకోవడం జరిగింది. పాఠశాలలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుకునేందుకు కనీస వసతులను ఇవ్వడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యాడని రాష్ట ప్రధాన కార్యదర్శి సురంపల్లి పర్శరాములు అన్నారు విద్యార్థులకు కప్పుకోవడానికి దుప్పట్లు,కాస్మెటిక్ రూపాయలను,బూట్లను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు మండిపడ్డారు ప్రభుత్వ గురుకులాల్లో చదివే నిరుపేద విద్యార్థులకు పరోక్షంగా చదువుకుంటున్న విద్యార్థులకు కనీస వసతులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు విద్యార్థి విద్యార్థులకు కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం మూలంగా ప్రతి పాఠశాలలో డ్రాప్ అవుటు ఏర్పడుతుందని ఆయన అన్నారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విద్యకు పెద్దపీట వేసి మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా అడుగులు వేస్తూ పరోక్షంగా ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు విద్యార్థి విద్యార్థులకు కనీసం మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని వారు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు యాదగిరి రెడ్డి యాదగిరి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి పాపని సురేష్, పిట్ల రాకేష్, గొల్ల నవీన్,వేణు ,చందు ,గంగాపూర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుడి హర్షవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి**

**-ఎమ్మెల్యే ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



గడిచిన ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా సుభిక్షంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూడి హర్షవర్ధన్ రెడ్డి దామోదర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడతూ రాబోయే నాలుగేళ్లలో ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలు అన్నింటిని ప్రజలకు అమలు చేసి రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని హామీని మాట నిలబెట్టుకున్న అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యమైందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఒక లక్ష రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతన్నలకు మోసం చేసిందని గుర్తు చేశారు. ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని గతంలో వరి వేస్తే వూరే అని చెప్పిన కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కౌలు రైతులకు వరి పంట వేస్తే క్వింటల్ కు బోనస్ గా 500 రూపాయలు వచ్చాయని కౌలు రైతులు సంతోషంగా ముందు వచ్చి చెప్తున్నారన్నారు. గడిచిన ఎడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో 53 వెలకు పైగా ఉద్యోగాలను నియమించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఏదేదో మాట్లాడుతున్నారని కనీసం ఇప్పటికైనా ప్రతిపక్షాలు అభివృద్ధి చూసి మాట్లాడాలని హితవు పలికారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల రైతు కుటుంబాలకు వారి ఖాతాల్లో 21 వేల కోట్ల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు . అదేవిధంగా పాలమూరు జిల్లాలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు .అనంతరం జిల్లా కేంద్రనికి వెళ్లి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గత ఏడాది పాలన ను గుర్తు చేసుకుంటూ మర్యాదపూర్వకంగా కలిసి స్వీటు తినిపించి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో తిమ్మాజీపేట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటా అంగవైకల్యం దేనికి అడ్డు కాకూడదు

**- సమాజంలో వారు అందరితో సమానమే**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి టౌన్, డిసెంబరు 03 (ప్రజా జ్యోతి):**



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎవరు అధైర్య పడకూడదని సమాజంలో దివ్యాంగులు సైతం అందరితో సమానంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు మంజూరు చేస్తామన్న 6000 పెన్షన్ ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందన్నారు. గతంలో వైయస్సార్ హయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వనపర్తిలో దివ్యాంగులకు ప్రత్యేక భవన నిర్మాణానికి జిల్లా వైద్య కళాశాల పక్కన స్థలం కేటాయిస్తూ ప్రోసిడింగ్ ఇస్తున్నామని త్వరలోనే భవన నిర్మాణం కావలసిన ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివ్యాంగులలోను కొందరికి ఇల్లు ఉండి ఉంటాయని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వీల్ చైర్ ఎలక్ట్రికల్ స్కూటీలు అవసరం ఉన్న వారందరికీ సైతం వాటిని మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివ్యాంగులూ ఎందులోనూ తీసిపోరని రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో వాడు సైతం పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ చేపట్టే సర్వే ప్రకారం విజయవకాశాలున్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందజేస్తామని ఎమ్మెల్యే వారిని ప్రోత్సహించారు. ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్నారని ఈ సందర్భంగా మన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి సారధ్యంలో అన్ని రకాల ఉపాధి అవకాశాలకు సంబంధించిన ఉద్యోగమేలను నిర్వహిస్తున్నామని అందులోనూ అర్హత గల దివ్యాంగులు అందరూ దరఖాస్తులు చేసుకోవచ్చని ఎలాంటి అనుమానాలు ఉన్న స్థానికంగా ఉండే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీరు మీ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గం లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని సైతం త్వరలోనే ప్రారంభించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు, రాయితీలు దివ్యాంగుల సద్వినియోగపర్చుకోవాలి

**వట్పల్లి డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు రాయితీలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో దీప్తి అన్నారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వట్టిపల్లి లోని ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్లలో పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఇలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల చదువులలో రాణించాలని వారికోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు. దివ్యాంగుల పిల్లల భవిష్యత్తు కోసం భవిత కేంద్రాలు నిర్వహణ, కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందని దీన్ని సద్వినియోపరుచుకోవాలని కోరారు . కార్యక్రమం లో తాసిల్దార్, ఎస్సై, కాంప్లెక్స్ హెచ్ఎం రంజిత్, వికలాంగుల సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, వటిపల్లి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఖలీల్ మియా, ప్రధాన కార్యదర్శి కుమార్, ధన్సింగ్, రాజు .జయరాం. శ్రీను. వీరమని తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**– స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 3 (ప్రజా జ్యోతి):

తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ఉదయం లేచినప్పటి నుండి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం మున్సిపాలిటీ దినోత్సవం నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఫంక్షన్ హాల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్ మెన్, ఎలక్ట్రిసిటీ పని చేసే వారిని శాలువాలతో సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు 20 సంఘాలకు రూ. 2 కోట్ల 30 లక్షల యాభై వేల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ..



మున్సిపల్ సిబ్బంది బాగా పనిచేసి వనపర్తి జిల్లాను అద్దంలా తీర్చిదిద్దారని కొనియాడారు.అనంతకు ముందు డిసెంబర్ 3న తెలంగాణా ఉద్యమకారుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని రగలించి ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీకాంత చారి ఘనకీర్తిని సాధించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు లెప్రసి,పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 03

ఆశాలకు లెప్రసి,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని కోరుతూ పి హెచ్ ఎన్ ఎం మల్లీశ్వరి కి వినతిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో లెప్రసి సర్వే చేయాలని ఆశాలకు జిల్లా అధికారులు చెప్పున్నారు.వెంటనే లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్లు కూడా ప్రారంభించారు.ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని లెప్రస్,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని కోరుతున్నాము అని రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు,2024లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు చేసిన లెప్రసి డబ్బులు,2024లో చేసిన పల్స్పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశాలకు చెల్లించలేదు.ఈ అంశం పైన కమీషనర్ ఆఫీస్లో సంబంధిత అధికారులను మా యూనియన్ ఆధ్వర్యంలో కలిసినప్పుడు లెప్రసి 2 సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలమైందని,సర్వేకు ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నామని తెలియజేస్తూ మాకు బడ్జెట్ వివరాలతో కూడిన సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేశారు.ఈ ఆర్డర్ కాపీలు తీసుకొని అన్ని జిల్లాల్లో మా నాయకత్వం జిల్లా డిఎంహెచ్ఓ అధికారులను కలిసి పెండింగ్ లెప్రసి సర్వే డబ్బులు చెల్లించాలని కోరారు.దీని పైన జిల్లా అధికారులు స్పందిస్తూ మాకు పై నుండి డబ్బులు రాలేదని,ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చినంత మాత్రాన



డబ్బులు ఇచ్చినట్టు కాదని అంటున్నారు.ఈ అంశాన్ని రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులకు తెలియజేశాము.రాష్ట్ర అధికారులు స్పందిస్తూ జిల్లా అధికారులు చెబుతున్నది.కరెక్ట్ కాదని,మేము పంపించింది వాస్తవమని అంటున్నారు. ఈ రెండింటి.మధ్య రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు గందరగోళానికి గురవుతున్నారు. పైగా రెండు సంవత్సరాల నుండి చేసిన లెప్రసి సర్వే మరియు 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాక ఆశాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తూ,ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రస్ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు న్యాయమని ఆశా వర్కర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

**–కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 03



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ రహీం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడినవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు,అలాగే అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సయ్యద్ ఎజాజ్,గుమ్మడి కృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించి 5000 రూపాయలు చొప్పున రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు,అనంతరం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా అని, కాంగ్రెస్ కార్యకర్తలు తన కుటుంబ సభ్యులు అని, వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో చిన్నగొట్టి ముక్కుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రహ్లాద్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ చంద్రరావు పటేల్, షేకలి,ఎత్తే శ్యామ్, అల్తాఫ్, జనార్ధన్, హరికృష్ణ, గఫూర్,అబ్బాస్, ఫిరోజ్,ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో గెస్ట్ టీచర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నంగునూరు ప్రజాజ్యోతి :

నంగునూరు మండలంలోని నర్మెట్ట కేజీబీవీ పాఠశాలలో గెస్ట్ టీచర్ హిందీ బోధనకు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి పద్మ ప్రకటనలో పేర్కొన్నారు. హిందీ లాంగ్వేజ్ పండిట్ శిక్షణా పూర్తి చేసి ఉండి ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 6 వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవలన్నారు. ఈ విద్యా సంవత్సరం వరకు మాత్రమే పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. మెరిట్, డెమో ప్రకారం ఎంపిక చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## కానిస్టేబుల్ నర్సమ్మ సన్మానించిన

**-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి

గత నెలలో గ్రూప్ 3 ఎగ్జామ్ రాసేందుకు ఓ మహిళ ఐదు సంవత్సరాల బాలుని తీసుకొని వచ్చింది పరీక్ష హాల్లోకి పసిబిడ్డను తీసుకెళ్ళు ఎందుకు అనుమతించకపోవడంతో వీధుల్లో ఉన్న ఓ మహిళా కానిస్టేబుల్ మానవత దృక్పథంతో ఆ పిల్లవాడిని ఎత్తుకొని ఆడించడం జరిగింది, అమ్మ పరీక్ష రాసేందుకు పరీక్ష హాల్లోకి వెళ్ళింది అది చూసి అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంలో బషీరాబాద్ మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళా కానిస్టేబుల్ నరసమ్మను మంగళవారం రోజు ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు కానిస్టేబుల్ నరసమ్మను తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## బీఆర్ఎస్, బీఆర్ఎస్వి నాయకుల గురుకుల బాట...

పరిగి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):



బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరిగి లోని మైనారిటీ వెల్ఫేర్ తోపాటు సోషల్ వెల్ఫేర్ స్కూల్లను బీఆర్ఎస్, బీఆర్ఎస్ వి నాయకులు సందర్శించడానికి వెళ్ళారు. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న లోపాలను జరుగుతున్న దారుణాలను బయటికి తెలియనియవద్దు అనే ఉద్దేశంతో పోలీసులను అడ్డు పెట్టుకొని ఉపాధ్యాయుల ద్వారా అడ్డుకున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల బాట కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్లరెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ ,గురుకుల బాట జిల్లా ఇన్చార్జ్ బీఆర్ఎస్వి నాయకులు జంగయ్య, కౌన్సిలర్లు జాక్ రవికుమార్, తాహెర్ అలీ గారు, మునీర్ ,లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్ , రవి రెడ్డి హరి పరిగి బీఆర్ఎస్వి నాయకులు సాయి తేజ ,అరుణ్, పృథ్వి రాజు కృష్ణ, ఆసీఫ్, దీపక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న పనుల్లో నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. వికారాబాద్ రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం చేయనున్న క్రమంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ గదులను పరిశీలించి ఆసుపత్రి ఆవరణతో పాటు గదులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం అనంతగిరి గుట్టలో నిర్మించిన సమీకృత ఆయుష్ వైద్య శాలను పరిశీలించారు. వైద్యశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలను సమర్పించాలని టీఎస్ జిఎంఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణను ఆదేశించారు. కలెక్టర్ అకస్మిక తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్ చందర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, డిఎంహెచ్ఓ వెంకటరమణ లు ఉన్నారు.

## శ్రీకాంతచారి బలిదానంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది

**– షాద్ నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో శ్రీకాంతచారికి బీఆర్ఎస్ ఘన నివాళులు**

**నందిగామ, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):**



శ్రీకాంతాచారి ప్రాణత్యాగం, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందని షాద్ నగర్ పట్టణ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం. ఎస్ నట రాజన్ అన్నారు. తెలంగాణ అమర వీరుడు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో శ్రీకాంత్ చారి కి గులాబీ శ్రేణులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్ నటరాజన్ మాట్లాడుతూ శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేక పోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గుండు ఆశోక్, శరత్ కృష్ణ, సందీప్ సింగ్ బీఆర్ఎస్వి నాయకులు శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, హనుమంతు, నార్ల శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, శేఖర్, సంజు నాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ యాదవ్, సాయి తేజ, శివ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను సాక్షులను బెదిరిస్తున్న నిందితులపై కేసు నమోదు చేయాలి

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:**




ముద్దాపురం గ్రామంలో దళితులపై దాడి చేసిన కేసులో బాధితులను సాక్షులను కేసు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తూ సాంఘిక బహిష్కరణకు పాల్పడుతున్న నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. .ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ 2021 సంవత్సరంలో దసరా వేడుకల్లో దళితుల పై దాడి చేసిన సంఘటనలో 19 మందిపై కేసు నమోదు అయింది అన్నారు.ప్రస్తుతం కేసు సంగారెడ్డి ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టులో ట్రయల్ జరుగుతున్నందున కేసును ఉపసంహరించుకోవాలని నిందితులైన తుమ్ శ్రీకాంత్ తదితరులు బాధితులను, సాక్షులను బెదిరిస్తూ భయాబంతులకు గురి చేస్తున్నారన్నారు.బాధితులతో సాక్షులతో ఎవరు మాట్లాడొద్దని మాట్లాడితే 50 వేల జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా బాధితుల సాక్షుల ను పనులకు పిలవద్దని వారి ఇండ్లలో పాలు పోయొద్దని వారి ఇల్లు కట్టదని వారికి వ్యవసాయనికి నీరు అందించద్దని తదితర రూపాల్లో వేధిస్తున్నారన్నారు. కనుక బాధితులకు సాక్షులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు సాంఘిక బహిష్కరణకు ప్రయత్నిస్తున్న నిందితులపై మరో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. బాధితులను సాక్షులను బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం చేస్తున్నారని కమిషనర్ కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులికల్పన, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ బాధితులైన రాజవ్వ పెద్ద నరసయ్య సాక్షులు ప్రతాప్ అనురాధ స్వప్న కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై హై స్కూల్ పిల్లలకు అవగాహన..

**–కోహెడ ఏఎస్ఐ పవన్ కుమార్, హుస్నాబాద్ షీటీమ్**

**కోహెడ డిసెంబర్.03 (ప్రజా జ్యోతి)**



విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు అలాగే, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాలపై కోహెడ ఏఎస్ఐ పవన్ కుమార్, హుస్నాబాద్ షీటీమ్ బృందంతో.. తంగలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కల్పించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా.. పోలీస్ కమిషనర్ మేడమ్, ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ.., షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే.. విధుల గురించి, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలపై.. సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు అలాగే.., చదువుకునే సమయంలో.. ఎలాంటి చెడు అలవాట్లకు, ఆలోచనలకు తావియ్యకూడదనీ అన్నారు. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని ఉపయోగించడంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.. ప్రధానో పాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు,హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ ఉన్నారు.

## అపార్‌పై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

**-మండల విద్యాధికారి పద్మయ్య**

**కోహెడ డిసెంబర్.03 (ప్రజా జ్యోతి)**



కోహెడ మండలంలోని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు..విద్యార్థులకు సంబంధించి ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ APAAR (అపార్)నమోదుపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాధికారి పద్మయ్య అన్నారు. కోహెడ జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన (శిక్షణ) నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపార్ పేరిట కేంద్ర ప్రభుత్వం జీవితకాల గుర్తింపు కార్డును ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. 2 వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తప్పకుండా APAAR ID ని నమోదు చేసుకొవాలని ప్రదానోపాధ్యులకు విద్యాధికారి తెలిపారు. APAAR ID విద్యార్థులకు, విద్యా సౌలభ్యాన్ని పెంపొందించండం, అలాగే విద్యార్థుల కవలికలను సులభతరం చేయడం. వారికి వచ్చిన ఆభ్యాస మార్గాలను ఎంచుకునేలా అవకాశం కల్పించడం, విజయాలను గుర్తించడం మరియు ధృవీకరించడం, విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయడం, అకడమిక్ రికార్డులను క్రమ్నాద్దీకరించడం ద్వారా విద్యలో జవాబు దారితనం మరియు పారదర్శక లేవ APAAR నిర్ధారిస్తుంది. APAAR ID ప్రతీ విద్యార్థికి ఒక గుర్తింపుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రదానోపాధ్యులు, MRC సిబ్బంది మండల MIS Co-ordinator Y. ధర్మారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నారు.